ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సంగారెడ్డి
20
శనివారం 6 జనవరి 2018
గురువారం ఉష్ణోగ్రతలు – కనిష్ఠం : 14.0 గరిష్ఠం : 29.0



లారీని ఢీ కొట్టిన స్కూల్ బస్సు



ప్రమాదానికి గురైన డాన్‌బాస్కో పాఠశాల బస్సు

గాయపడిన విద్యార్థి

- 12 మంది విద్యార్థులు, టీచర్‌కు గాయాలు
- బోరుమంటూ పాఠశాలకు చేరుకున్న తల్లిదండ్రులు
- డ్రైవర్ నిర్లక్ష్యమే కారణం
- బాచేపల్లి డాన్‌బాస్కో పాఠశాల వద్ద తల్లిదండ్రుల రోదనలు

3





రెగ్యులర్ చేయాలంటూ జోగిపేటలో నిరాహార దీక్ష చేస్తున్న స్కోర్ కార్మికులు

- 30 ఏళ్లుగా పనిచేస్తున్నా పర్మినెంట్ జాడే లేదు
- టీఎస్ఎస్ పీడీసీఎల్‌లో విలీనమైనా మారని బతుకులు
- చస్తున్నా పట్టించుకోరా ? ఆవేదనలో కార్మికులు
- 87 రోజులుగా దీక్ష చేస్తున్నా స్పందించని సర్కారు

ఆరిపోతున్న 'స్కోర్' కార్మికుల
బతుకులు



ఎనిమిదేండ్ల క్రితం రాములు స్తంభం పైనుంచి పడి చనిపోతే చావు ఖర్చులు రాలే. మూడేళ్ల క్రితం గంగయ్య స్తంభంపైనే కాలిపోతే పట్టించుకున్నోళ్లు లేరు. కొలువు పర్మినెంట్ కావడం లేదని కుమిలి కుమిలి పక్షవాతంతో ఏడాది క్రితం పాడెక్కిన మాణయ్య కుటుంబాన్ని ఆదుకున్న వాళ్లే లేరు. అనారోగ్యంలోనూ కొలువు చేస్తూ కన్ను మూశాడు నర్సింహారెడ్డి. 30 ఏళ్లుగా పని చేస్తున్న తమను రోజు కూలీలుగానే చూస్తున్నారన్న ఆవేదనతో బాపురెడ్డి ఆత్మహత్య.. నిన్నటికి నిన్న చంద్రమౌళిదీ అదే పరిస్థితి. ఈ లోకానికి వెలుగులు అందిస్తూ తాము మాత్రం చీకటి జీవితాల్ని నెట్టుకొస్తున్న 'కరెంటు' కార్మికుల మరణగాథలివి. ఉద్యోగ భద్రత కరువైన ఒకప్పటి 'స్కోర్' ఉద్యోగులు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. టీఎస్ఎస్ పీడీసీఎల్‌లో విలీనమైనా వారి బతుకులు మారలేదు. తమను పర్మినెంట్ చేయాలని 87 రోజులుగా దీక్ష చేస్తున్నా సర్కారు స్పందించడం లేదు.

5

- జహీరాబాద్‌లో ఎక్కడ చూసినా పారిశుధ్య సమస్యే
- దోమలు, పందుల స్వైరవిహారం
- పైపులైన్ల లీకేజీతో వృథాగా పోతున్న తాగునీరు
- పన్నుల రూపేణా వచ్చిన డబ్బు మున్సిపల్ సిబ్బంది జీతాలకే సరి
- ఇరుకు రోడ్లతో మరిన్ని ఇబ్బందులు
- ఇబ్బందులు పడుతున్న జహీరాబాద్ ప్రజలు

4లో



పట్టణంలో ఇళ్ల మధ్య పేరుకుపోయిన చెత్త

మునిఫీపాలిటీ

- అయినా అన్నదాతల ఆత్మహత్యలు ఆగడం లేదు
- హైటెన్షన్ విద్యుత్ టవర్లతో రైతులకు నష్టం
- పరిహారం చెల్లించకుండా మోసగించిన ప్రభుత్వం
- కేంద్ర విద్యుత్ శాఖ మంత్రికి వివరిస్తాం
- పవన్‌కల్యాణ్ రాజకీయాల్లో పసివాడు
- కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు
- ఫిబ్రవరిలో మైనార్టీలతో బహిరంగ సభ : జగ్గారెడ్డి

5

నిరంతర విద్యుత్ కాంగ్రెస్ పుణ్యమే



సమావేశంలో మాట్లాడుతున్న వి.హనుమంతరావు, పక్కన జగ్గారెడ్డి

భక్తి

వైదిక కార్యక్రమాల్లో శంఖపూజ ప్రధానం

» గౌరీభట్ల శ్రీనివాసశర్మ



కొమురవెల్లి రూరల్: వైదిక కార్యక్రమంలో శంఖపూజ ప్రధానమైంది. నిత్య పూజతో పాటూ విశేష కార్యక్రమాల్లో శంఖపూజ తప్పక చేయవలసిన విధి. సంకల్పం, కలశపూజ అనంతరం ఈ పూజను నిర్వహిస్తారు. సముద్ర జీవుల రక్షణ కవచంగా ఉండే శంఖంను పూజలో వాడడం సంప్రదాయం. 24 కేశవ నామాలతో కలశంలోని నీటిని శంఖంలో పోయాలి. శంఖం మధ్యలో బ్రహ్మను, శంఖంలో సూర్యుడిని, పృష్ఠ భాగంలో ప్రజాపతిని, అగ్రభాగంలో గంగ, సరస్వతీ దేవతలను, ఆవాహన చేసి పూజించాలి. శంఖంలోని నీటిని చేతిలోకి తీసుకుని అన్ని పూజా ద్రవ్యాలపైన, దేవతామూర్తి పైన, పూజచేసే వారిపైన చల్లాలి. తిరిగి శంఖాన్ని కలశంలోని నీటితో నింపి దేవతాస్థలంలో పెట్టాలి. తద్వారా తర్వాతి పూజా కార్యక్రమాన్ని నిర్వహించే అర్హతను సాధించొచ్చు. అభిషేకానికి దక్షిణావృత శంఖాలు విశిష్టమైనవిగా భావిస్తారు. శంఖం పూరించడం వల్ల వచ్చే శబ్దం శంకరుడికి ప్రీతిపాత్రమైందని శాస్త్రోక్తం. ప్రాచీనకాలంలో యుద్ధం ప్రారంభ, అంతిమ సమయాలను గుర్తించడానికి సమర శంఖం పూరించేవారు. మహా భారత యుద్ధంలో కృష్ణుడు ఉపయోగించిన శంఖాన్ని పాంచజన్యంగా పిలుస్తారు. శంఖంలో పోసిన తులసీదళం వేసిన అభిషేక ద్రవ్యాన్ని తీర్థంగా భావిస్తారు.

ఉద్యోగపర్వం

ప్రైవేట్ ఉద్యోగుల సంక్షేమానికి కృషి

» టీపీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ శ్రీనివాస్



జిన్నారం, జనవరి, 5: రాష్ట్రంలోని ప్రైవేట్ ఉద్యోగుల సంక్షేమానికి తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం కృషి చేస్తున్నది. ప్రైవేట్ రంగలో పనిచేసే కార్మికులు, ఉద్యోగులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. కార్మిక చట్టాల ప్రకారం వారికి వేతనాలు, ఇతర సౌకర్యాలు అందడం లేదు. మండల పారిశ్రామిక వాడల్లో కార్మిక సమస్యలపై త్వరలో ఆధ్యయనం చేస్తాం. సంఘం 10 వార్షికోత్సవాన్ని 7న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నాం. ఇందులో ప్రైవేట్ రంగంలో పనిచేసే అన్ని వర్గాల వారు పాల్గొనాలి.

కూల్‌గ్లాస్.. స్మార్ట్ లుక్



» చలువ కళ్లద్దాలకు రోజురోజుకూ పెరుగుతున్న క్రేజ్

» వివిధ మోడళ్లలో మార్కెట్‌లో లభ్యం



మార్కెట్లలో విక్రయిస్తున్న వివిధ రకాల కళ్లద్దాలు

బెజ్జంకి, జనవరి 5: ఫ్యాషన్ ప్రపంచంలో చలువ కళ్లద్దాల క్రేజ్ రోజు రోజుకూ పెరుగుతున్నది. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత అభిరుచికి తగ్గట్లుగా మార్కెట్లో పలు రకాల కూలింగ్ గ్లాస్‌లు సందడి చేస్తున్నాయి. ఒకప్పుడు ప్రముఖులకు, సినీ తారలకే పరమితమైన కళ్లద్దాలు నేడు సామాన్యులకు సైతం అందుబాటులోకి వచ్చాయి. దుమ్ము, దూలి సూర్య కిరణాల నుంచి కళ్లను కాపాడుకోవడానికి చాలా మంది కళ్లద్దాలను వాడుతున్నారు. యువత మాత్రం కొత్తదనం కోసం చలువ కళ్లద్దాలపై మక్కువ చూపిస్తున్నారు. ముకాకృతులకు సరిపోయే విధంగా వివిధ రకాల డిజైన్లు ప్రస్తుతం మార్కెట్లో లభ్యమవుతున్నాయి.

చలువ అద్దాలతో నేత్రాలు సురక్షితం

సూర్య కాంతి నుంచి వెలువడే ఎక్కువ కాంతిని అడ్డుకుని కంటికి రక్షణగా నిలుస్తాయి. కళ్ల జోళ్లను ఒకప్పుడు బీచుల్లో ఎక్కువగా ధరించేవారు. ప్రస్తుతం ఎక్కువ మంది ద్విచక్రవాహనాలను నడిపేటప్పుడు ఈ అద్దాలను వాడుతున్నారు. వీటి వల్ల కళ్లలో దుమ్ము, దూళీ పడకుండా రక్షించుకోవచ్చు.

వివిధ మోడళ్లు

కొందరు పాత కాలపు లుక్ కోసం గుండ్రటి కళ్లద్దాలను ఎంచుకుంటున్నారు. రంగు రంగులతో ఉండేవి పేషియల్ ఫేస్‌ను బట్టి ఎంచుకోవాల్సి ఉంటుంది. మోడ్రన్‌గా ఉండాలంటే ప్లాస్టిక్‌తో చేసిన ఫ్రేమ్‌ను వినియోగిస్తారు.

టెంటెడ్, ప్రింటెడ్ గ్లాసులు

ఇందులో టెంటెడ్ అంటే సగం చలువ కళ్లద్దాలు. సగం మామూలు కళ్ల జోళ్లు ఉంటాయి. స్కిన్ టోన్‌ను బట్టి వీటిని ఎంచుకోవాలి. ఎప్పుడు బ్లాక్ గోల్డు మెటల్స్‌తో బోరు కొడితే ముదురు రంగులను ఎంచుకోవచ్చు. వీటిపై వివిధ జంతువుల ప్రింటెడ్ ఫ్రేమ్‌లు కూడా లభిస్తాయి. కాస్త ఫన్నీ లుక్ కోసం వీటిని ఎంచుకోవచ్చు.

మిర్రర్ గ్లాసెస్

మిర్రర్ గ్లాసులు ఎక్కువగా స్విమ్మింగ్, బీచుల్లో పెట్టుకుంటారు. ఇవి సూపర్ కూల్‌గా ఉంచడానికి సహకరిస్తాయి. సాదాసీదాగా కనిపించడానికి రెఫరర్‌శప్ ఫ్రేమ్‌లు స్త్రీ, పురుషులెవరైనా ఎంచుకోవచ్చు. పెద్ద పెద్ద ఫ్రేమ్‌లు, లెన్సులతో ప్రత్యేక లుక్ ఇచ్చి ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌గా మారిపోతాయి. ఇవి ఎదుటి వారిని ఇట్టే ఆకట్టుకుంటాయి.



గీతంలో సంప్రదాయ వస్త్రధారణ దినోత్సవం


సంప్రదాయ దుస్తులతో గీతం విద్యార్థులు

పటాన్‌చెరు, జనవరి5: సంప్రదాయ చీరలు, గాగ్రాలు, పంచెలతో గీతం విద్యార్థులు అలరించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మేనేజ్‌మెంట్ విభాగం జీహెచ్‌బీయస్‌లో సంప్రదాయ వస్త్రాధారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న వారంతా సంప్రదాయ దుస్తుల్లో వచ్చారు. ర్యాలీతో ప్రారంభమైన ఈ వేడుక క్యాట్‌వాక్, నృత్యాలు, సెల్ఫీలతో కొనసాగింది. ఇతరుల సంప్రదాయాలను కూడా గౌరవించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. పసందైన విందు విద్యార్థుల కేరింతలు ఆహ్లాదకర వాతావరణంలో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్‌ఆర్ వర్మ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.


చీరల్లో గీతం విద్యార్థులు

అటల్ టింకరింగ్ ల్యాబ్‌కు నాలుగు హైస్కూళ్ల ఎంపిక

» దేశ వ్యాప్తంగా 1500 పాఠశాలల్లో ల్యాబ్స్ ఏర్పాటు

» ఐదేళ్ల పాటు నిర్వహణ వ్యయం కేంద్ర ప్రభుత్వానిదే


ఇరుకోడులోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్

సిద్ధిపేట, జనవరి 5: ఉమ్మడి మెదక్ జిల్లాలోని నాలుగు హైస్కూళ్లు అటల్ టింకరింగ్ ల్యాబ్‌కు ఎంపికయ్యాయి. తెలంగాణలో 29 పాఠశాలలు ఎంపికవగా, సిద్దిపేట జిల్లాలో మూడు, సంగారెడ్డి జిల్లాలో ఒక పాఠశాల ఎంపికైంది. సిద్దిపేటకు చెందిన ఇందిరానగర్ జడ్పీహెచ్‌ఎస్, సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడులోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్, గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్‌లోని సెయింట్ మేరీస్ హైస్కూల్, సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని నారాయణ హైస్కూల్ ఎంపికయ్యాయి. అటల్ బిహారీ వాజ్‌పాయ్ జన్మదినం సందర్భంగా దేశ వ్యాప్తంగా 1500 పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌ను అటల్ ఇన్నోవేషన్ మిషన్ నీతి ఆయోగ్, కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేస్తారు. 500 మంది విద్యార్థులున్న ప్రాభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. విద్యార్థుల ప్రగతి, ఉపాధ్యాయుల ఆసక్తి, అనువైన వసతులు కలిగిన పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. దేవంలో పది లక్షల మంది విద్యార్థుల్లో నూతన ఆలోచనలు ప్రేరణ కలిగించడమే దీని ప్రధాన ఉద్దేశం, ఇందులో భాగంగా ఎంపికైన పాఠశాలలకు కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ వారు రూ. పది లక్షలతో అధునాతన సైన్స్ ల్యాబ్ ఏర్పరుస్తారు. 1,500 చదరపు అడుగుల ల్యాబ్ ఏర్పాటు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది. ఐదేళ్ల పాటు దానికి సంబంధించిన నిర్వహణ వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది.

సిద్దిపేట పట్టణంలోని ఇందిరనగర్ జడ్పీహెచ్‌ఎస్ ఇప్పటికే అన్ని రంగాల్లో ముందుంది. నాట్కో ఆధ్వర్యంలో ప్రత్యేక తరగతి గదులను ఏర్పాటు చేశారు. దీనికితోడు అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడానికి పాఠశాల ఎంపికైంది. రూ. 10 లక్షలతో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఐదు సంవత్సరాలపాటు ల్యాబ్ మెయింటనెన్స్ కింద మరో రూ. పది లక్షలను మంజూరు చేస్తారు. ల్యాబ్‌ల్లో అత్యాధునిక పరికరాలు సాంకేతిక వికాసాన్ని పెంపొందించడానికి కావలసిన అన్ని వసతులు కల్పిస్తారు. అత్యాధునిక ఫర్నీచర్ విద్యార్థులకు కావలసిన వస్తువులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడానికి చార్టులు పరికరాలు అందిస్తారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రామస్వామి మాట్లాడుతూ తమ పాఠశాల అటల్ అటల్ టింకరింగ్ ల్యాబ్‌కు ఎంపికవడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయుల కృషితో పాఠశాల అభివృద్ధికి విద్యార్థులు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ ల్యాబ్ ఏర్పాటుతో విద్యార్థుల్లో మరిన్ని నైపుణ్యాలు పెంపొందించడానికి అవకాశముంటుందన్నారు. ఇరుకోడు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాధారాం నాగరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పాఠశాలలో అనేక వసతులు కల్పించినట్లు తెలిపారు. భారీ నీటి పారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యాశాఖ కమిషనర్ కిషన్ తదితరులకు ధన్యావాదాలు తెలిపారు. గజ్వేల్ మండల పరిధిలోని ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల ఏటీఎల్‌కు ఎంపికవడంపై కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.


ప్రజ్ఞాపూర్‌లోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల

లారీని ఢీ కొట్టిన పాఠశాల బస్సు

- 12 మంది విద్యార్థులకు, ఒక టీచర్‌కు గాయాలు
- బోరుమంటూ పాఠశాలకు చేరుకున్న తల్లిదండ్రులు
- ప్రమాదానికి డ్రైవర్ నిర్లక్ష్యమే కారణం
- బాచేపల్లి డాన్‌బాస్కో పాఠశాల వద్ద తల్లిదండ్రుల రోదనలు





గాయపడి రోదిస్తున్న విద్యార్థులు



ప్రమాదానికి గురైన డాన్‌బాస్కో పాఠశాల బస్సు

కల్హేర్, జనవరి 5: అతివేగం ఆజాగ్రతతో పాఠశాల బస్సు నడుపుతున్న డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించి ముందు వెళ్తున్న లారీని గమనించకుండా వెనుక నుంచి ఢీ కొట్టడంతో పాఠశాల విద్యార్థులు గాయాల పాలయ్యారు. ఈ సంఘటన మండల పరిధిలోని బాచేపల్లి, దేవునిపల్లి శివారు నడుమ 161వ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగింది. బాచేపల్లి గ్రామంలోని సేయింట్ డాన్‌బాస్కో పాఠశాలకు నిత్యం మాసాన్‌పల్లి, దేవునిపల్లి, కామారెడ్డి జిల్లాలోని ఆరేపల్లి, ఆరేడుకు చెందిన 30 మంది విద్యార్థులు ఏపీ 23వై6644 నంబరు గల పాఠశాలకు చెందిన బస్సులో వెళ్తుంటారు. రోజు మాదిరిగానే శుక్రవారం పాఠశాలకు 25 నుంచి 30 మంది విద్యార్థులతో బస్సు బయలు దేరి బాచేపల్లికి వెళ్తున్న సమయంలో దేవునిపల్లి గ్రామ రహదారిని క్రాస్ చేసిన బస్సు డ్రైవర్ ముందు వెళ్తున్న లారీని బలంగా ఢీ కొట్టాడు. ఒక్క సారి బస్సు లారీని ఢీ కొనడంతో విద్యార్థులు కుదుపునకు లోనై ఎదురుగా ఉన్న సీట్లను బలంగా ఢీకొన్నారు. ఒక్క సారిగా బస్సు పెద్ద శబ్ధం రావడంతో విద్యార్థులు అరుపులు, కేకలు వేసినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ క్రిష్ణ పరారయ్యాడని, రోదిస్తున్న విద్యార్థులను మరో వ్యక్తితో కలసి ఆటో రిక్షలో బాచేపల్లి డాన్‌బాస్కో పాఠశాలకు తరలించినట్లు బాచేపల్లి కొత్త తండాకు చెందిన బాబ్యానాయక్ తెలిపాడు. తాను బస్సు వెనుకనే వస్తున్నానని బస్సు వేగంతో ప్రయాణించగా అదుపుతప్పి లారిని ఢీ కొట్టినట్లు తెలిపాడు. ఈ ప్రమాదంలో మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన అరుణ్, ఆరేడు గ్రామానికి చెందిన జ్యోత్స్న, జగదీశ్వర్‌కు ముఖంపై గాయాలు కాగా మాసాన్‌పల్లికి చెందిన ఆశ్రిత, హర్షవర్ధన్, అజయ్‌కుమార్, విద్యార్థులతో పాటు గౌతమి అనే ఉపాధ్యాయురాలికి గాయాలయ్యాయి. ఆరేపల్లి గ్రామానికి చెందిన రాంచరణ్, సంధ్యారాణితో పాటు మరో నలుగురు విద్యార్థులకు స్వల్పంగా గాయాలయ్యాయి. వీరిని డాన్‌బాస్కో యాజమాన్యం నారాయణఖేడ్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి అక్కడ ప్రథమ చికిత్స అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇందులో జ్యోత్స్న, జగదీశ్వర్‌ను సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు రోదిస్తూ గుండేలు బాదుకుంటూ డాన్‌బాస్కో పాఠశాలకు చేరుకోగా విద్యార్థులకు పెద్ద ప్రమాదం ఏమి కాలేదని తెలుసుకోవడంతో వారు శాంతించారు. పాఠశాల యాజమాన్యం నిబంధనలను సక్రమంగా పట్టించుకోవడం లేదని, పాఠశాలను బాచేపల్లిలో ఏర్పాటుకు అనుమతి కూడా ఇవ్వలేదని స్థానిక సర్పంచ్ లక్ష్మి సంగయ్య కూడా తెలిపారు. యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఎవరి ప్రాణాలు తీస్తారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులను ఎంఈవో శంకర్ నారాయణఖేడ్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. సంఘటన స్థలాన్ని కంగ్టి సీఐ తిరుపతి యాదవ్, కల్హేర్ ఎస్‌ఐ ఏడుకొండలు సందర్శించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ జేమ్స్‌ను విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారిపై రాకపోకలకు అంతరాయంగా ఉన్న పాఠశాల బస్సును పక్కకు తొలగించారు. బస్సు డ్రైవర్ క్రిష్ణపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపాడు.

పాఠశాల అనుమతి, బస్సు ఫిట్‌నెస్‌పై సందిగ్ధం

పాఠశాల అనుమతి, బస్సు ఫిట్‌నెస్ గురించి మండల విద్యాధికారి శంకర్‌ను ప్రశ్నించగా ఈ ప్రైవేటు పాఠశాలకు అనుమతి, బస్సు ఫిట్‌నెస్ పై ఆయన దగ్గర ఎలాంటి వివరాలు లేవని తెలిపాడు. తాను పాఠశాల యాజమాన్యాన్ని అన్ని పత్రాలు తీసుకుని రావాలని ఆదేశించానని వారు తాళం వేసి ఉన్న అలమార తాళం చెవి మాదగ్గర లేదని తెలిపారని ఎంఈవో అన్నాడు. దీనిపై బస్సు ఫిట్‌నెస్ సక్రమంగా లేదనే అనుమానాలను వ్యక్త పరిచాడు.

గుండె నొప్పితో కౌలు రైతు మృతి

మనూరు, జనవరి 5: అప్పుల బాధతో బాధ పడుతున్న కౌలు రైతుకు గుండె నొప్పి రావడంతో మృతి చెందిన సంఘటన మనూరు మండలం బెల్లాపూర్‌లో శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన మోహన్‌రెడ్డి (35) కు ఎలాంటి భూమి లేక పోవడంతో కౌలుకు భూమి తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. సాగు కోసం రూ.5 లక్షలు అప్పు చేశారని రోజురోజుకు అప్పుల బాధ పెరిగి బాధ పడుతున్నారని తెలిపారు. గురువారం రాత్రి గుండె నొప్పి రావడంతో చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించగా వైద్యశాలలో మృతి చెందాడన్నారు. మోహన్ రెడ్డికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారని ప్రభుత్వం కటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో సబ్సిడీ గొర్రెలు మృతి



మృతి చెందిన గొర్రెలు

జోగిపేట రూరల్, జనవరి 5: రోడ్డు ప్రమాదంలో సబ్సిడీ గొర్రెలు మృతి చెందిన సంఘటన అందోల్ గ్రామం వద్ద శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. ప్రభుత్వం సబ్సిడీపై పంపిణీ చేస్తున్న గొర్రెలను కర్నూల్ ప్రాంతం నుంచి డీసీఎం వాహనంలో తీసుకువస్తుండగా అందోల్ వద్దకు రాగానే బస్టాప్ వద్ద ఆగి ఉన్న మరో డీసీఎంను గొర్రెల లోడ్‌తో ఉన్న డీసీఎం ఢీకొట్టడంతో అందులోని మూడు గొర్రెలు మృతి చెందాయి. ఈ గొర్రెలు వట్‌పల్లి మండలం బైరన్‌దిబ్బ గ్రామానికి చెందినవిగా తెలిసింది. ఆగి ఉన్న డీసీఎంను వెనక నుంచి మరో డీసీఎం ఢీకొనడంతో రోడ్డు పక్కనే ఉన్న హేయిర్ సెలూన్ దుకాణాన్ని ఢీకొట్టింది.

ఎండు గంజాయిని తరలిస్తున్న మూడు వాహనాలు సీజ్

నారాయణఖేడ్, జనవరి 5: దొంగ చాటుగా ఎండుగాంజాయిని రవాణా చేస్తున్న ముగ్గురిని పట్టుకొని స్టేట్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ టీం అధికారులు మూడు వాహనాలను సీజ్ చేశారని స్థానిక ఎక్సైజ్ సీఐ మహేశ్ కుమార్ శుక్రవారం తెలిపారు. నారాయణఖేడ్ ప్రాంతంలో దొంగ చాటుగా ఎండు గంజాయిని రవాణా చేస్తున్నట్లు నమ్మదగిన సమాచారం ఉండడంతో కద్పల్ వద్ద స్టేట్ టాస్క్ ఫోర్స్ అధికారులు వాహనాలను తనిఖీ చేస్తుండగా టీఎస్ 15యూసీ 4260 నంబరు గల ఆటోలో 62 కిలో ఎండుగంజాయి లభించిందన్నారు. నాగన్‌పల్లికి చెందిన ఆటో డ్రైవర్ అశోక్‌రావును అదుపులోకి తీసుకొని ఆటోను సీజ్ చేశామన్నారు. అంతే కాకుండా గరిడే గాంకు చెందిన గంగొండ 9 కిలోల ఎండు గంజాయిని, రేగోడు మండలం తాటిపల్లికి చెందిన యాదయ్య 18 కిలోల ఎండుగంజాయిని ద్విచక్రవాహనాలపై రవాణా చేస్తుండగా పట్టుకున్నారన్నా రు. 3కేసుల్లో ఒక ఆటో, 2 బైకులు, 89 కిలోల ఎండుగంజాయిని స్వాదీనం చేసుకొని కేసులు నమోదు చేశారన్నారు.

విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన అధ్యాపకుడు

- ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థి సంఘాల నాయకులు



వాహనంలో అధ్యాపకుడిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్తున్న దృశ్యం

జహీరాబాద్, జనవరి 5: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థినుల పట్ల కెమిస్ట్రీ అధ్యాపకుడు శ్రీనివాస్ అసభ్యకరంగా ప్రవర్తించాడు. పోలీసుల కథనం ప్రకారం గురువారం కళాశాలలో మధ్యాహ్నం జరిగిన ల్యాబ్‌లో విద్యార్థినులు ప్రయోగాలు చేస్తున్న క్రమంలో అధ్యాపకుడు వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో అదే రోజు సాయంత్రం విద్యార్థినులు అధ్యాపకుడిపై చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు, తదితరులు శుక్రవారం ఉదయం కళాశాలకు వెళ్లి అధ్యాపకుడిపై చర్యలు తీసుకోవాలని కళాశాల సిబ్బందిపై ఒత్తిడి చేశారు. ఈ విషయాన్ని బయటకు పొక్కకుండా ఉండేందుకు కళాశాల సిబ్బంది ప్రయత్నాలు చేయడాన్ని వారు తప్పుబట్టారు. దీంతో కళాశాల వద్ద అధ్యాపకుడు శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతలోనే పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి శ్రీనివాస్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

భర్త కాపురానికి తీసుకెళ్లాలంటూ భార్య దీక్ష

- ఇద్దరికి పోలీసులు కౌన్సెలింగ్

పుల్‌కల్, జనవరి 5: భర్త కాపురానికి తోలుకోవడం లేదని ఓ వివాహిత అత్తారింటి వద్ద దీక్ష చేసిన సంఘటన మండలంలోని గొంగ్లూరులో శుక్రవారం చోటు చేసుకున్నది. గ్రామానికి చెందిన పెద్దోల్ల బ్రహ్మమ్మ కుమారుడు అనిల్‌రెడ్డితో నారాయణఖేడ్ మండలం అబ్బెందకు చెందిన రామేశ్వరి వివాహం 2017 జూన్ 8న జరిపించారు. వివాహమైనప్పటి నుంచి తరచుగా అనారోగ్యానికి గురవుతుండటంతో ఆమెకు వైద్యం చేయించలేక ఆర్థికంగా కుంగిపోతున్నానని అనిల్‌రెడ్డి పేర్కొన్నాడు. బాలానగర్‌లోని ఓ ప్రైవేటు పరిశ్రమలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్న అనిల్‌రెడ్డి కొద్ది రోజులుగా భార్యకు దూరంగా ఉంటున్నాడు. దీంతో గురువారం గ్రామంలో పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టారు. భార్యను కాపురానికి తోలుకోవాలంటూ పెద్దలు అనిల్‌రెడ్డికి ఎంతగా నచ్చజెప్పినా ససేమిరా అంగీకరించలేదు. అయితే రామేశ్వరి శుక్రవారం పోలీసులను ఆశ్రయించారు. అనంతరం రామేశ్వరి అత్తారింటి ఎదుట దీక్షకు దిగారు. మహిళ పోలీసు సిబ్బంది గొంగ్లూరుకు వెళ్లి రామేశ్వరిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి భార్య, భర్తలకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కలసిమెలసి ఉండాలంటూ ఎస్‌ఐ సత్యనారాయణ ఇరువురికి నచ్చజెప్పారు. పోలీసులు ఇరువురికి నచ్చజెప్పడంతో కొంత మేరకు గొడవ సద్దుమణిగింది.



అత్తారింటి గుమ్మం ఎదుట దీక్ష చేస్తున్న రామేశ్వరికి కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్‌ఐ సత్యనారాయణ

భార్యను చంపిన కేసులో యావజ్జీవ కారాగార శిక్ష

చిన్నకోడూరు, జనవరి 5: అదనపు కట్నం కోసం వేధించి భార్యను చంపిన కేసులో నిందితునికి యావజ్జీవ కారాగార విధిస్తూ ఆరో అదనపు జిల్లా జడ్జి ప్రతిమ తీర్పునిచ్చారు. కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన రాము కుమార్తె వినోదను చిన్నకోడూరు మండలం కందుకూరి చంద్రయ్య కుమారుడు శ్రీనివాస్‌కు 2005లో ఇచ్చి వివాహం జరిపించారు. వివాహమైన కొన్ని రోజుల నుంచే అదనపు కట్నం తేవాలని భార్య వినోదను శ్రీనివాస్ శారీరకంగా, మానసికంగా వేధించాడు. 2015 మే17న వినోద మెడకు బెల్టుతో ఉరేసి చంపేశాడు. న్యాయమూర్తి యావజ్జీవ కారగార శిక్షతో పాటు వేయి రూపాయల జరిమానాను విధించారు.

సదాశివపేటలో 'డ్రంకెన్ డ్రైవ్'లో ఆరుగురికి జైలు

సదాశివపేట రూరల్, జనవరి 5: సదాశివపేట పట్టణాకికి చెందిన నలుగురు వ్యక్తులు, మనిపల్లి మండలం మల్లారెడ్డిపేటకు చెందిన ఒకరు, రంగారెడ్డి జిల్లా మేకవనంపల్లికి చెందిన మరొకరు మొత్తం ఆరుగురు డిసెంబరు 31 రాత్రి మద్యం సేవించి ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారు. వీరికి న్యాయమూర్తి దేవి మానస ముగ్గురికి ఒక రోజు, మరో ముగ్గురికి రెండు రోజుల పాటు జైలు శిక్ష విధించనట్లు తీర్పు వెలువరించిందని సీఐ తెలిపారు.

సీసీ కెమెరాలు బిగిస్తాం'

సిద్దిపేట రూరల్, జనవరి 5: మండలంలోని పెద్దలింగారెడ్డిపల్లిలో సీసీ కెమెరాలను బిగిస్తామని సిద్దిపేట రురల్ సీఐ సైదులు తెలిపారు. శుక్రవారం పెద్దలింగారెడ్డిపల్లిలో 'నేను సైతం' కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు.

'త్రీ ఆర్స్'లో శివంపేట పాఠశాల పనితీరు భేష్

- రాష్ట్ర పర్యవేక్షక బృందం కితాబు



విద్యార్థినితో పాఠం చదివిస్తున్న వేణుమాధవశర్మ

పుల్‌కల్, జనవరి 5: చదువులో వెనుకబడిన విద్యార్థులను మెరుగు పర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3 ఆర్స్ కార్యక్రమంలో మండలంలోని శివంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనితీరు బాగుందని రాష్ట్ర పర్యవేక్షక బృందం కితాబిచ్చింది. ఈ మేరకు పాఠశాలను రాష్ట్ర పర్యవేక్షక బృందం సభ్యుడు జి.వేణుమాధవ శర్మ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మెహర్‌బేగం, ఉపాధ్యాయ సిబ్బంది పర్యవేక్షణలో రీడింగ్, రైటింగ్, రీజినింగ్ (త్రీ ఆర్స్)లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చేలా చొరవ తీసుకుంటున్నారని ప్రశంసించారు. సీఈసీ విధానం చక్కగా నడుస్తోందని, సంబంధిత రిజస్టర్ల నిర్వహణ బాగుందన్నారు. ఈ సందర్భంగా వేణుమాధవశర్మ తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థినీ, విద్యార్థులను పలు ప్రశ్నలు అడుగుతూ సమాధానాలు రాబట్టారు.

ఆర్టీసీ కార్మికుల ధర్నా



డీఎం కార్యాలయ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

సంగారెడ్డి అర్బన్, జనవరి 5: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా మోటార్ వెహికల్ యాక్టును సవరించి రాజ్యసభలో బిల్లు ప్రవేశపెట్టినందుకు నిరసనగా శుక్రవారం ఆర్టీసీ కార్మికులు డిపో మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. టీఎంయూ రీజినల్ చైర్మన్ పీఎస్ నారాయణ మాట్లాడుతూ యాజమాన్యం మొండివైఖరి నశించాలని డిమాండ్ చేశారు. యాక్టు సవరణను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన జీతభత్యాల సవరణపై యాజమాన్యం స్పందించకపోతే దీర్ఘకాలిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నవాజ్, కార్యదర్శి క్రిష్ణారెడ్డి, అడ్వైజర్ అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎక్బాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

'టెట్' నిర్వహించాలని మంత్రులకు వినతి

సంగారెడ్డి అర్బన్, జనవరి 5: రాష్ట్రంలో టెట్ పరీక్ష నిర్వహించాలని కోరుతూ శుక్రవారం నిరుద్యోగ ఐకాస ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం.జగన్ హైదరాబాద్‌లో మంత్రులు హరీశ్‌రావు, కడియం శ్రీహరికి వినతిపత్రాలు అందజేశారు. గత జూలై 23న నిర్వహించిన టెట్ పరీక్ష ఆరు నెలలు పూర్తయినందున ప్రభుత్వం ఫిబ్రవరిలో మళ్లీ టెట్ నిర్వహించాలని జగన్ కోరారు.

సమస్యలకు లోగిళ్లు ఈ వార్డులు

- ఎక్కడ చూసినా పారిశుధ్య సమస్య
- పైపులైన్ల లీకేజీతో వృథాగా పోతున్న తాగునీరు
- ఇరుకు రోడ్లతో మరిన్ని ఇబ్బందులు
- దోమలు, పందుల స్వైరవిహారం
- ఇబ్బందులు పడుతున్న జహీరాబాద్ ప్రజలు
- పన్నుల రూపేణా వచ్చిన డబ్బు మున్సిపల్ సిబ్బంది జీతాలకే సరి





బోరు మోటారు నుంచి లీకవుతున్న తాగునీరు, ఓ వార్డులో పేరుకుపోయిన చెత్త, పట్టణంలో అస్తవ్యస్తంగా మారిన మురుగు కాలువ

జహీరాబాద్, జనవరి 5: పట్టణంలోని పలు వార్డుల్లో నివసిస్తున్న ప్రజలు అనునిత్యం సమస్యలతో సహవాసం చేస్తున్నారు. అస్తవ్యస్తంగా మారిన డ్రెయినేజీ, దోమల బెడద, అధ్వానంగా మారిన అంతర్గత రోడ్లు, తాగునీటి సరఫరాలో అంతరాయం, నీటి పైపులైన్లలో లీకేజీలు తదితర సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. జహీరాబాద్‌లో నాలుగైదు వార్డులు మినహా మిగతా వార్డుల్లో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. పట్టణాభివృద్ధికి ప్రత్యేకంగా నిధులేమీ రాకపోవడంతో పన్నుల రూపేణా వచ్చిన డబ్బు పురపాలక సిబ్బంది జీతాలకే సరిపోతున్నాయి. దీంతో ఆర్థిక సంఘాల నిధులతోనే అభివృద్ధి పనులు చేపట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. పాలకులు, అధికారులు మారిపోతున్నా మున్సిపల్ పరిధిలో అభివృద్ధి మాత్రం ఆశించిన స్థాయిలో జరగడం లేదు. ఇదిలా ఉండగా జహీరాబాద్ పట్టణంలో రోజుకు 30వేల పైచిలుకు మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తవుతుంది.

ఇప్పటి వరకు అవే రోడ్లు

1952లో 18 వార్డులతో జహీరాబాద్ మున్సిపాలిటీ ఏర్పడింది. కాలక్రమేణా ఈ మునిసిపాలిటీ పరిధి అంతకంతకూ విస్తరించి 24 వార్డులకు చేరింది. పట్టణంలో ప్రస్తుతం 52,193 జనాభా, 35 వేల పైచిలుకు ఓటర్లున్నారు. వార్డుల అభివృద్ధికంటూ ప్రత్యేకంగా నిధులేమీ రాకపోవడంతో ఉన్న నిధులతోనే సరిపెట్టాల్సి వస్తుంది. వార్డుల సంఖ్య పెరిగినా, మున్సిపల్ ఏర్పాటైన నాటినుంచి జహీరాబాద్లో అవే రోడ్లు ఉండడం, అప్పుడప్పుడు తూతూమంత్రంగా మరమ్మతులు చేపట్టడం జరుగుతుంది. 24 వార్డుల్లో 14వార్డులను మురికివాడలుగా గుర్తించారేగాని పెద్దగా అభివృద్ధి పనులు చేపట్టిన దాఖలాలు లేవు. ప్రస్తుతం ఆయా మురికివాడల్లో డ్రెయినేజీ, అంతర్గత రోడ్ల సమస్య ఉండడంతో వర్షపు నీరు, మురుగనీరు రోడ్లపైనే ప్రవహిస్తూ దోమలు, ఈగలకు నిలయాలుగా మారాయి. మురుగు కూపాల కారణంగా ఈ ప్రాంతాల్లో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. ప్రజలు వివిధ రోగాలకు గురై ఆర్థికంగా, మానసికంగా నష్టపోతున్నారు.

ఇదిలా ఉండగా పట్టణంలో అంతర్గత రోడ్లతోపాటు ప్రధాన రోడ్లు సైతం ఇరుకుగా మారడంతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోంది.

పన్నులన్నీ జీతాలు, నిర్వహణకే

ఈ మున్సిపాలిటీలో 157 మంది పారిశుధ్య నిర్వహణ సిబ్బంది ఉండగా పన్నుల రూపేణా వసూలవుతున్న డబ్బు వారి జీతాలు, కార్యాలయ నిర్వహణకే సరిపోతున్నాయి. మున్సిపాలిటీకి ఏటా సుమారు రూ.4 కోట్లు పన్నుల రూపంలో రావల్సి ఉండగా కేవలం రూ.3.50 కోట్లే వసూలవుతున్నాయని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. వచ్చిన అరకొర నిధుల కేటాయింపుల్లో పక్షపాతం కొనసాగడంతో కొన్ని సందర్భాల్లో సమావేశాలు సైతం రద్దవుతున్నాయి. దీంతో వార్డుల్లో అభివృద్ధి దయనీయంగా మారింది.

స్లమ్ ఏరియాలు ఇవే

జహీరాబాద్ పట్టణంలోని మాణిక్‌ప్రభుమహేళా, గడి, నాగులకట్ట, ఆర్యనగర్, కసాబ్‌గల్లీ, బాగారెడ్డిపల్లి, శాంతినగర్, హమాలీకాలనీ తదితర ప్రాంతాలను మురికివాడలుగా అధికారులు గుర్తించారు.

ఇక్కడ అభివృద్ధి చేపడుతున్నామని చెబుతున్నా ఆచరణలో సాధ్యం కావడంలేదు.

విన్నవించినా పట్టించుకోరు

– శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ, జహీరాబాద్



పట్టణంలో ఎక్కడ చూసినా సమస్యలే దర్శనమిస్తాయి. వార్డుల్లో సమస్యలపై అధికారులకు, నాయకులకు విన్నవించినా పట్టించుకునే వారు లేరు. జహీరాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకన్నా అవినీతే అధికమైంది.

అభివృద్ధికి నోచని మున్సిపాలిటీ

– వై.నర్సోత్తం, టీడీపీ, జహీరాబాద్



మున్సిపాలిటీ అభివృద్ధికి దూరంగా ఉంది. వార్డుల్లో పన్నుల వసూళ్లపై చూపిన శ్రద్ధ అభివృద్ధిపర్చడంపై అధికారులు చూపడంలేదు. కొన్ని సందర్భాల్లో వార్డులకు నీటి సరఫరా నిలిచిపోతుంది. అంతర్గత రోడ్లన్నీ దుర్భరంగా మారాయి.

డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



రాష్ట్ర గెజిటెడ్ హెచ్‌ఎంల సంఘం డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాణిక్కరాజ్ కన్నన్

సంగారెడ్డి అర్బన్, జనవరి 5: తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా నూతన క్యాలెండర్, డైరీని శుక్రవారం కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్ ఆవిష్కరించారు. మార్చిలో జరిగే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించేలా కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి తుకారం, కోశాధికారి సుధాకర్, ఉపాధ్యక్షులు ప్రభాకర్, సురేశ్, క్యాదర్శులు బాలయ్య, రవికుమార్, గౌరవ అధ్యక్షుడు నవాజ్‌రెడ్డి, అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షుడు విజయరావు, రాష్ట్ర కార్యదర్శి విజయకుమార్ తదితరులున్నారు.

ఏవోల సంఘం డైరీ, క్యాలెండర్

తెలంగాణ వ్యవసాయాధికారుల(ఏవోలు) సంఘం నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను శుక్రవారం కలెక్టర్ తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి శైలజ, వ్యవసాయాధికారుల సంఘం అధ్యక్షుడు వైద్యనాథ్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, చైర్మన్ విద్యాసాగర్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఏవోల సంఘం డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మాణిక్కరాజ్

పెరటి కోడిపిల్లల పంపిణీ

- 38 యూనిట్లకు 20 యూనిట్లు అందజేత
- ఒక్కో యూనిట్‌కు 45 పిల్లలు
- యూనిట్ ధర రూ.4,500
- ప్రభుత్వం అందించే సబ్సిడీ రూ.3,690
- లబ్ధిదారుడి వాటా రూ.810



పెరటి కోళ్ల పెంపకంపై లబ్ధిదారులకు వివరిస్తున్న పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రామారావు రాథోడ్

కంది, జనవరి 5: పెరటి కోళ్ల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం సబ్సిడీపై కోడిపిల్లలను లబ్ధిదారులకు అందజేస్తుంది. ఈ మేరకు శుక్రవారం కందిలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రామారావు రాథోడ్ కంది గ్రామానికి చెందిన 20మంది లబ్ధిదారులకు యూనిట్లవారీగా పెరటి కోడి పిల్లలను అందజేశారు. మొత్తం 38 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా, తొలి విడతగా 20 యూనిట్ల పిల్లలను పంపిణీ చేశారు. శనివారం మరో 18 యూనిట్లను అందజేస్తారు. ఈ పిల్లల యూనిట్ ధర రూ.4,500 కాగా, ప్రభుత్వం రూ.3,690 సబ్సిడీ ఇస్తుంది. లబ్ధిదారుడు కేవలం రూ.810 చెల్లిస్తే సరిపోతుంది. ఒక్కో యూనిట్‌కు ప్రభుత్వం 45 పెరటి కోడిపిల్లలను అందజేస్తుంది. ఇవి నాలుగు నెలల్లో గుడ్లు పెట్టే దశకు వస్తాయని, ఒక్కొక్క కోడి ఏడాదికి 160 నుంచి 200 గుడ్లు పెడుతుందని అధికారులు చెబుతున్నారు. వీటి బరువు కూడా 2 కేజీలకు తక్కువ ఉండదన్నారు.

పెరటి కోళ్లతో ఉపాధి

– జేడీ రామారావు రాథోడ్

పెరటి కోళ్లతో లబ్ధిదారులకు మంచి ఉపాధి లభిస్తుందని పశుసంవర్ధక శాఖ జేడీ రామారావు రాథోడ్ తెలిపారు. పెరటి కోడిపిల్లల పెంపకంపై వారికి అవగాహన కల్పించారు. ఈ కోళ్ల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సబ్సిడీపై రూ.810లకే అందిస్తున్నామన్నారు. వీటికి ప్రత్యేకమైన దాణా ఏమీ లేదని, ఆహారాన్ని వాటంతటవే సమకూర్చుకుంటాయని ఆయన వెల్లడించారు. అన్ని వర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని రామారావు రాథోడ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ మండలాధికారి డాక్టర్ ఇర్ఫానుద్దీన్ సిద్దికీ, సిబ్బంది ఇక్బాల్, గోపాల మిత్ర సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆరిపోతున్న 'స్కోర్' కార్మికుల బతుకులు

- 30 ఏళ్లుగా పనిచేస్తున్నా పర్మినెంట్ జాడే లేదు
- టీఎస్ఎస్ పీడీసీఎల్‌లో విలీనమైనా మారని బతుకులు
- చస్తున్నా పట్టించుకోరా ?
- 87 రోజులుగా దీక్ష చేస్తున్నా స్పందించని సర్కారు



ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి, జనవరి 5 : ఉద్యోగ భద్రత కరువైన ఒకప్పటి 'స్కోర్' ఉద్యోగులు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. టీఎస్ఎస్ పీడీసీఎల్‌లో విలీనమైనా కార్మికులు బతుకులు మారలేదు. 1982లో అప్పటి అందోల్, మెదక్ నియోజకవర్గాల్లోని ఏడు మండలాలను కలిపి జోగిపేట కేంద్రంగా సంజయ్ కో ఆపరేటివ్ రూరల్ ఎలక్ట్రిసిటీ లిమిటెడ్(స్కోర్) పేరిట సహకార సంస్థను ఏర్పాటు చేశారు. ఇందులో పని చేసేందుకు అర్హతను బట్టి కొందరిని అప్పటి యాజమాన్యం కన్సాలిడేట్ వేతనంపై నియమించింది. అయితే, 2005లో నష్టాల్లో ఉన్న సొసైటీని అప్పటి ప్రభుత్వం సీపీడీసీఎల్‌లో విలీనం చేసింది. విలీనమయ్యే నాటికి 77 మంది స్కోర్ ఉద్యోగులు పర్మినెంట్ కాలేదు. వీరితో అర్హతను బట్టి పని చేయించుకునే ఒప్పందంతో ఖాళీల్లో నియమించారు. అప్పటి నుంచి ట్రాన్స్‌కో ఉద్యోగులు, కార్మికులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నా వీరు అతి తక్కువ వేతనంతో ద్వితీయ శ్రేణి ఉద్యోగులుగా నెట్టుకొస్తున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఒక్క స్కోర్ కార్మికుడికి, ట్రాన్స్‌కోలో పనిచేసే ముగ్గురు ఉద్యోగులు చేయాల్సిన పనిని అప్పజెప్పి అజమాయిషీ చెలాయిస్తున్నారు. దీంతో పని భారం పెరిగి శారీరకంగా, మానసికంగా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ట్రాన్స్‌కో ఇస్తున్న జీతం ఖర్చులకు కూడా సరిపోక పోవడంతో 'స్కోర్' ఉద్యోగులు అప్పులపాలవుతున్నారు. దీనికి తోడు ఆరోగ్య, ఉద్యోగ భద్రత కూడా లేదు. విధి నిర్వహణలో ప్రమాదం జరిగినా యాజమాన్యం పట్టించుకోక పోవడంతో మానసిక క్షోభకు గురవుతున్న స్కోర్ కార్మికులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు.

ఇన్‌చార్జి ఏఈ అయినా రోజువారీ కూలే

స్కోర్ ఉద్యోగుల్లో ముగ్గురు ఇన్‌చార్జి ఏ.ఈ.లుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయినా రోజు కూలీ మాత్రమే చెల్లిస్తున్నారు. వచ్చే జీతానికి రెట్టింపు ఖర్చవుతుండటంతో 'స్కోర్ ఏ.ఈ.'లు కష్టాల నుంచి బయట పడలేకపోతున్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంచిన సీఎం కేసీఆర్ స్కోర్ ఉద్యోగులను మాత్రం పట్టించుకోలేదు. 30 ఏళ్ల నుంచి చేస్తున్నా వీళ్లకిచ్చే జీతం రూ.10 వేలే. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రం రూ.23 వేలు ఇస్తున్నారు. 77 మంది స్కోర్ ఉద్యోగుల్లో ఆత్మహత్యలు, అనారోగ్యంతో 20 మంది చనిపోయారు. మిగిలిన 57 మందిని పర్మినెంట్ చేయాలని 2009లో సీఎండీ ప్రభుత్వానికి లేఖ రాసినా, కోర్టు ఆదేశించినా ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదు. 10 మంది స్కోర్ కార్మికుల వయసు 58 ఏళ్లు దాటిందంటూ రిటైర్మెంట్ ఇచ్చేస్తున్నారు. రెగ్యులర్ చేయకుండానే రిటైర్మెంట్ ఎలా ఇస్తారని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. తమను పర్మినెంట్ చేయాలంటూ కార్మికులు జోగిపేటలో 87 రోజులుగా దీక్ష చేస్తున్నా పట్టించుకున్న నాథుడే లేడు. ఇప్పటికైనా యాజమాన్యం, ప్రభుత్వం తమ కష్టాలు తీర్చాలని కార్మికులు వేడుకుంటున్నారు.

కోర్టు తీర్పు ఇచ్చినా అంతే సంగతి

ప్రస్తుత టీఎస్ఎస్ పీడీసీఎల్ కంపెనీలో స్కోర్ ద్వారా నియమితులైన 77 మంది ఉద్యోగస్తుల్లో ప్రస్తుతం 57 మంది మాత్రమే మిగిలారు. 77 మందిలో పలువురు యాజమాన్య నిర్లక్ష్యానికి గురై ఆత్మహత్యలు చేసుకోగా, మరి కొందరు అనారోగ్యంతో మృతిచెందారు. ఇలా ఇప్పటివరకు 20 మంది చనిపోగా మిగిలింది 57 మంది మాత్రమే ఉన్నారు. వీరిని పర్మినెంట్ చేయాలని సాక్షాత్తు 2009లో అప్పటి సీఎండీ ప్రభుత్వానికి లేఖ ఇచ్చినా యాజమాన్యం పట్టించుకోలేదు. 2005లో సొసైటీ విలీనమైనపుడు వారిని తీసుకోవడానికి యాజమాన్యం అంగీకరించకపోతే హైకోర్టు తీర్పుతో జీవో నంబర్ 426 ద్వారా ఉద్యోగులుగా గుర్తించారు. 2002లో కొందరు ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించగా వారిని పర్మినెంట్ చేయాలని ధర్మాసనం తీర్పు ఇచ్చింది. అందుకనుగుణంగా ఇంధన శాఖ కార్యదర్శి ఉత్తర్వులు ఇచ్చినా యాజమాన్యం యాజమాన్యంలో మాత్రం కదలిక లేకుండా పోయింది.

మరికొన్ని రోజులు సొసైటీ ఉంటే

1982లో సంజయ్ గ్రామీణ విద్యుద్దీకర సంస్థ పేరిట ఏర్పడ్డ ఈ సొసైటీలో పని చేసేందుకు 88 మంది ఉద్యోగులను క్యాజువల్ పద్ధతిన నియమించారు. వారి అర్హతల ఆధారంగా దశలవారీగా మెంబర్స్ కౌన్సిల్ మీటింగ్ ద్వార రెగ్యులర్ చేశారు. వీరిని సీపీడీసీఎల్‌లో విలీనం చేసేటప్పుడు సూపర్ న్యూమరీ పోస్టుల్లో (ఈ ఉద్యోగుల రిటైర్మెంట్ తర్వాత ఆటోమేటిక్‌గా ఆ పోస్టులు రద్దయ్యే విధంగా) నియమించారు. వీరికి ప్రస్తుత ఉద్యోగుల లాగే జీతభత్యాలు చెల్లిస్తున్నారు. అయితే సొసైటీ మరికొన్ని రోజులు కొనసాగి ఉంటే ప్రస్తుత క్యాజుల్ ఉద్యోగులు కూడా రెగ్యులర్ అయ్యేవారు.

స్కోర్ కార్మికుల్లో కొందరికి 58 సంవత్సరాలు దాటిందని రిటైర్మెంట్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఎక్కడైనా రెగ్యులర్ చేయకుండా రిటైర్మెంట్ ఎలా చేయిస్తారన్నది జవాబు దొరకని ప్రశ్న. సొసైటీ విలీనమైనప్పుడు సిద్దిపేటకు బదిలీ చేయించుకున్న కార్మికుడికి ఇలానే రిటైర్మెంట్ ఇచ్చేశారు. ఇలా దాదాపు 10 మంది వరకు 58 ఏళ్లు దాటినట్టు తెలుస్తున్నది. వీరిని కూడా త్వరలో ఉద్యోగ విరమణ చేయించేలా అధికారులు నిర్ణయించినట్టు సమాచారం. కార్మిక చట్టం ప్రకారం 240 రోజులు నిరాటంకంగా పనిచేస్తే వీరిని పర్మనెంట్ చేసే అవకాశం ఉంది. అందులో భాగంగానే వీరిని 2005లోనే కన్సాలిడేటెడ్ ఉత్తర్వులు ఇచ్చి అప్పటి యాజమాన్యం ఉద్యోగులుగా గుర్తించింది. మరి కొంత కాలం సంస్థ కొనసాగి ఉంటే వీరంతా పర్మినెంట్ అయ్యే వారు. కానీ అదే సమయంలో సంస్థ విలీనం కావడంతో వీరి జీవన స్థితిగతులు మారిపోయాయి. చిత్రం ఏమిటంటే 30 ఏళ్లుగా నేరుగా సంస్థ నుంచి జీతాలు తీసుకుంటున్న వీరిని ఉద్యోగులుగా ప్రస్తుత యాజమాన్యం గుర్తించకుండా అతితక్కువ జీతాలు ఇచ్చి వెట్టి చేయించుకుంటున్నదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

నిరంతర విద్యుత్ కాంగ్రెస్ పుణ్యమే

- అయినా అన్నదాతల ఆత్మహత్యలు ఆగడం లేదు
- హైటెన్షన్ విద్యుత్ టవర్లతో రైతులకు నష్టం
- కేంద్ర పవర్ మంత్రికి వివరిస్తాం
- కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

సంగారెడ్డి రూరల్, జనవరి 5 : రైతులకు 24 గంటలు కరెంటు అందిస్తున్నామని సీఎం కేసీఆర్ చంకలు చరుస్తున్నారని, నిరంతర విద్యుత్తు అందించడం కాంగ్రెస్ పుణ్యమేనని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏఐసీసీ నాయకులు వి.హనుమంతరావు అన్నారు. సంగారెడ్డిలోని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి నివాసం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఇంకా ఆగడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధితోనే ప్రస్తుతం 24 గంటలు నిరంతర కరెంటు ఇచ్చేందుకు మార్గం సుగుమమైందన్న విషయాన్ని మరిచి అంతా తాను చేసిన ఘనతే అని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు నిరంతరం కరెంటు ఇవ్వడం మంచిదే కానీ వారికి సాగుకు నీళ్లెలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. పొలాల్లో నుంచి హైటెన్షన్ విద్యుత్ స్తంభాలు వెళితే కేంద్ర పవర్ కార్పొరేషన్ రైతులకు రూ.2.50 లక్షల నుంచి రూ.4.50 లక్షలు వరకు పరిహారం ఇవ్వాలని ఆదేశాలు ఉన్నా వాటిని ఎక్కడా అమలు చేయకుండా నామమాత్రంగా పరిహారం చెల్లించి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. విద్యుత్ స్తంభాలు వేసిన ప్రాంతాల్లో పంటలు కూడా పండవని, దీని కారణంగా రైతులకు రుణాలు కూడా ఇచ్చేందుకు బ్యాంకర్లు నిరాకరిస్తారన్నారు. రైతులకు పరిహారం చెల్లించకుండా ప్రభుత్వం మోసగించిందని, ఈ నెల 8వ తేదిన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర పవర్ మంత్రి, కమిషనర్‌లను కలిసి సీఎం కేసీఆర్ రైతులను మోసం చేస్తున్న తీరును వివరిస్తామన్నారు. రైతులకు 8 నుంచి 10 గంటల విద్యుత్తు సరిపోతుందని, కరెంటు లేక వందల పరిశ్రమలు మూతపడ్డాయని అన్నారు. మంత్రి కేటీఆర్ పారిశ్రామికవేత్తలతో పలు దఫాలుగా సమావేశమవుతున్నారు కదా మూతపడిన పరిశ్రమలను తెరిపించి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించాలని సూచించారు. ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని కేసీఆర్ మోకరిల్లినందుకే కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. పవన్‌కళ్యాణ్ రాజకీయాల్లో పసివాడని ఏమి తెలియకపోయినా కేసీఆర్ అందరికీ ఆదర్శమని కీర్తించడం హాస్యాస్పదమన్నారు. ఎందరో సీఎంలను చూసినా కేసీఆర్ లాంటి నీచమైన ముఖ్యమంత్రిని తన జీవితంలో చూడలేదని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు.

ఫిబ్రవరిలో మైనార్టీల బహిరంగ సభ

మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు నాలుగు నెలల్లో సాధిస్తానని, వక్ఫ్ భూములను విక్రయించి పేద మైనార్టీలకు ఇస్తానని చెప్పి నాలుగేళ్లు గడుస్తున్నా సీఎం ఏం చేశారని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రశ్నించారు. మాయ మాటలతో మైనార్టీలను మోసగిస్తున్నారని విమర్శించారు. హామీలు ఇచ్చి మాట నిలబెట్టుకోలేని ముఖ్యమంత్రి ఎవరంటే కేసీఆర్ అనే పేరు తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. ఫిబ్రవరిలో గులాంనబీ అజాద్ నేతృత్వంలో సంగారెడ్డిలో మైనార్టీల బహిరంగ సభను నిర్వహించి ప్రజలకు సీఎం కేసీఆర్ చేస్తున్న మోసాన్ని వివరిస్తామన్నారు. 40 వేల మంది మైనార్టీలతో భారీ సభను నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఫక్రొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు, పక్కన జగ్గారెడ్డి తదితరులు

మహా పడిపూజకు హాజరైన మంత్రి తలసాని



పడిపూజలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

రామచంద్రాపురం, జనవరి 5: టీఆర్ఎస్ నాయకుడు వీరారెడ్డి కొల్లూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన అయ్యప్ప మహాపడిపూజ ఘనంగా జరిగింది. రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఈ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలను నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్ప నామస్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. గాయకులు ఆలపించిన అయ్యప్ప భజనపాటలు భక్తులను ఎంతగానో అలరించాయి. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అంతర్‌రాష్ట్ర ఫుట్‌బాల్ టోర్నీ ప్రారంభం

- క్రీడలతో మానసికోల్లాసం
- జహీరాబాద్ డీఎస్పీ ఎన్. రవి



టోర్నీని ప్రారంభిస్తున్న డీఎస్పీ రవి

జహీరాబాద్, జనవరి 5: క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని జహీరాబాద్ డీఎస్పీ నల్లమల రవి అన్నారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో నిర్వహిస్తున్న అంతర్‌రాష్ట్ర డే అండ్ నైట్ ఫుట్‌బాల్ టోర్నీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ఆసక్తిగా పాల్గొనాలన్నారు. పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో మూడు రోజుల పాటు ఈ పోటీలు కొనసాగనున్నాయి. హైదరాబాద్, గుల్‌బర్గా టీంల మధ్య తొలి మ్యాచ్‌ను ప్రారంభించారు. ముంబాయి, జాల్నా, పర్భనీ, నాందేడ్, కర్ణాటకలోని ఉద్గీర్, బీదర్, గుల్‌బర్గా జట్లతో పాటు రాష్ట్రంలో హైదరాబాద్, సంగారెడ్డి, జహీరాబాద్ ప్రాంతాలకు చెందిన 16 జట్లు మూడు రోజుల పాటు నిర్వహించే ఈ పోటీల్లో పాల్గొంటాయని నిర్వాహకుడు ఇమ్రాన్ తెలిపారు. ఈ పోటీలకు ఏజాజ్, ఎండీ బాబన్, ఎండీ అక్బర్‌లు కోచ్‌లుగా వ్యవహరించనున్నారన్నారు.

బీహెచ్ఈఎల్‌కు బెస్ట్ పవర్ ఎక్విప్ మెంట్ అవార్డు

రామచంద్రాపురం, జనవరి 5 : నాణ్యమైన విద్యుత్తు ఉత్పత్తులను అందిస్తున్న బీహెచ్ఈఎల్ సమస్థకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్ (సీబీఐపీ) సంస్థ 'బెస్ట్ పవర్ ఎక్విప్ మెంట్' అవార్డును అందుకున్నట్లు బీహెచ్ఈఎల్ సంస్థల సీఎండీ అతుల్ సోబ్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. గురువారం ఈ మేరకు వివరాలను వెల్లడిస్తూ ఈ నెల 3న డిల్లీలో జరిగిన కార్యక్రమంలో అవార్డును కేంద్ర జలవనరులు, రివర్ డెవలప్ మెంట్ శాఖ మంత్రి డాక్టర్ సత్యపాల్ సింగ్ అందజేసినట్లు పేర్కొన్నారు. అవార్డు దక్కడంపై శుక్రవారం బీహెచ్ఈఎల్ రామచంద్రాపురం కార్మికులు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

జాతీయ అవార్డుకు రమేష్ ఎంపిక

సంగారెడ్డి రూరల్, జనవరి 2 : విశ్వజన కళామండలి వారు 2017 సంవత్సరానికి గాను అందించే ప్రతిష్టాత్మక పురస్కారం ట్రూ ఇండియన్ అన్న బాహు సాటే జాతీయ అవార్డుకు డప్పోల్ల రమేష్ ఎంపికయ్యారు. ఈ అవార్డుని ఏడో తేదిన హైదరాబాద్‌లోని సుందయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రధానం చేయనున్నారు. ఈ అవార్డు రావడం ఎంతో ఆనందించాల్సిన విషయమని బహుజన సాంస్కృతిక వేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిరంజీవి, బాల్‌రాజ్‌లు అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన మానిటరింగ్ సభ్యుడు



గుమ్మడిదల పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న సభ్యుడు బస్వప్ప

గుమ్మడిదల, జనవరి 5: మండల కేంద్రంలోని ఉన్నత, ప్రాథమిక, అన్నారం గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను విద్యాశాఖ మానటరింగ్ సభ్యుడు బస్వప్ప శుక్రవారం సందర్శించారు. పాఠశాలలో విద్యాభోదన, విద్యార్థుల చదువు తీరును, రికార్డులను పరిశీలించారు. ఉత్తమ ఫలితాలు సాధించాలనే సంకల్పనతో ప్రభుత్వ ఆదేశాల మేరకు పలు పాఠశాలలను సందర్శించి పనితీరును అధ్యాయనం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈవో ప్రకాశ్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

'శిఖం భూమి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి'

జిన్నారం, జనవరి 5: మండలంలోని ఊట్ల శివారులోని చింతలకుంట శిఖం భూమి కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం డిప్యూటీ తాహసీల్దార్ భిక్షపతికి వినతిపత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ నాయకుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు విన్నవించారు. మాజీ సర్పంచ్ గంగురమేష్ కుటుంబ సభ్యులు చింతలకుంట శిఖం భూమిని కబ్జా చేసి సాగు చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వక్ఫ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు ఆయన దృషికి తెచ్చారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

నేడు తెల్లాపూర్‌లో ముగ్గుల పోటీ

▸ ప్రథమ బహుమతికి 2.5 గ్రాముల బంగారం

రామచంద్రాపురం, జనవరి 5: తెల్లాపూర్ గ్రామంలో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ మల్లెపల్లి సోమిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం తెల్లాపూర్, ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఆదివారం ఎంఐజీ కాలనీ, అంబేద్కర్ కాలనీల్లో ముగ్గుల పోటీలను నిర్వహిస్తామన్నారు. ఆయా కాలనీల్లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా 2.5 గ్రాముల బంగారం, ద్వితీయ బహుమతిగా మిక్సీ కుక్కర్‌ను అందజేస్తామని సర్పంచ్ తెలిపారు. అలాగే మరో ముగ్గురికి ప్రోత్సాహక బహుమతులుంటాయన్నారు. ఏ ప్రాంతంలోని వారికి అదే ప్రాంతంలో బహుమతులను అందజేస్తామన్నారు.

అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

▸ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు, జనవరి 5: అధికారులు తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి, ప్రభుత్వ ప్రతిష్టను పెంచడంతో పాటు ప్రజలకు విశ్వాసం కల్పించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. నియోజవకర్గ పరిధిలోని పలు శాఖల ప్రభుత్వ అధికారులు, సిబ్బందితో శుక్రవారం ఎంపీపీ కార్యాలయ సమావేశం మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ, జీహెచ్ఎంసీ, రోడ్లు భవనాలు, విద్యుత్, విద్యాశాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరాలన్నారు. ప్రతి ఒక్కరికి నల్లా కనెక్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను ఆదేశించారు. పట్టణాలలోని కాలనీల్లో మధ్యాహ్నం వరకు కూడా పారిశుధ్య సిబ్బంది చెత్తను తొలగించడం లేదని సంబంధిత శాఖ అధికారులు సిబ్బందితో సకాలంలో పనిచేయించాలని అన్నారు. కొల్లూరు పరిధిలోని సమిష్టి ఇంటర్నేషనల్ స్కూల్లో ఈ నెల 10 నుంచి 13 వరకు 63వ జాతీయ స్థాయి పాఠశాల కరాటే పోటీలు జరగనున్నదని, ఇందుకోసం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను ఈ కార్యక్రమానికి తరలించాలని విద్యాశాఖ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. జలమండలి అధికారులపై ప్రజలను నుంచి తమకు ఫిర్యాదులు అందుతున్నాయని, తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో జీహెచ్ఎంసీ డిప్యూటి కమీషనర్ భోజరాజు, తహసీల్దార్లు, జల మండలి జీఎం వినోద్, ఏఈలు, ఈఈలు పాల్గొన్నారు.

సాకి చెరువు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

పట్టణంలోని సాకి చెరువును పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాకిచెరువు వద్ద కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. శాంతినగర్ కాలనీలో ఇక్రిసాట్ ఫెన్సింగ్ నుంచి సాకి చెరువు వరకు నిర్మాణంలో ఉన్న బాక్స్ డ్రెయిన్ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. సాకి చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో నగర్ కాలనీ సొసైటీ అధ్యక్షులు టప్ప కుమార్, బాలేష్, సాయిబాబా, గిరి, సందీప్ పాల్గొన్నారు.



సాకి చెరువు బాక్స్ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

వెలిమెలలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

రామచంద్రాపురం, జనవరి 5: రైతుల సంక్షేమమే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం రామచంద్రాపురం మండలం వెలిమెల గ్రామంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. వెలిమెలలోని సరోజినమ్మ గుట్టపై ఉన్న శివాలయం వద్ద జాతర ఉత్సవాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరోజినమ్మ గుట్ట వద్ద మల్లన్న గుడి నిర్మిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యాదగిరియాదవ్, ఏఎంసీ ఛైర్‌పర్సన్ పుష్ప నగేష్, ఆత్మ కమిటీ ఛైర్మన్ కుమార్ గౌడ్, పీఏసీఎస్ ఛైర్మన్ మల్లెపల్లి బుచ్చిరెడ్డి, ఇన్‌ఛార్జి సర్పంచ్ నరేందర్ రెడ్డి, తెల్లాపూర్ సర్పంచ్ మల్లెపల్లి సోమిరెడ్డి పాల్గొన్నారు.

'విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోండి'

పుల్‌కల్, జనవరి 5: ప్రభుత్వం పేద విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి దండు అంజయ్య సూచించారు. మండలంలోని సింగూరు గురుకులం, తెలంగాణ ఆదర్శ పాఠశాల, పెద్దారెడ్డిపేటలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. సింగూరు గురుకుల పాఠశాలలో ప్రభుత్వం పేద విద్యార్థులకు సౌకర్యాలను కల్పిస్తోందని, విద్యార్థులు మంచి ఉన్నత విద్యనభ్యసించేందుకు అవకాశాలున్నాయన్నారు. పెద్దారెడ్డిపేట ఉన్నత పాఠశాలలో పదో తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు చాలా తక్కువగా ఉందని, 99 మంది విద్యార్థులకు గాను 66 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. వలస వెళ్లిన వారి వివరాలను సేకరించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి బడుల్లో చేరేలా ఉపాధ్యాయులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు మల్లేశం, ప్రధానోపాధ్యాయులు రమణయ్య, జ్యోతి హెబ్సిబా, ఎలిజబెత్, మాణయ్య తదితరులు పాల్గొన్నారు.



గురుకుల పాఠశాలలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎంఈవో దండు అంజయ్య

నేడు కొల్లూరులో అయ్యప్ప మహా పడిపూజ

▸ హాజరు కానున్న పీసీసీ చీఫ్, మాజీ మంత్రులు, ప్రముఖ నాయకులు

రామచంద్రాపురం, జనవరి 5: మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో శనివారం జరిగే మహా పడిపూజకు భారి ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామ ఉపసర్పంచ్, గురుస్వామి కె.రాజుగౌడ్ ఆధ్వర్యంలో 16వ మహా పడి పూజ నిర్వహణకు భారీ సెట్టింగ్ లతో వేదికను తయారు చేస్తున్నారు. కేరళలో జరిగే మహా పడిపూజను తలపించే విధంగా దశావతారాల సెట్టింగ్‌లతో వేదికను అలంకరిస్తున్నారు. అయ్యప్ప పూజకు 50 క్వింటాళ్ల పూలు, ఓ డీసీఎం నిండుగా ఐదు రకాల పండ్లను తెప్పించామని నిర్వాహకుడు రాజుగౌడ్ తెలిపారు. సుమారు 15 వేల మంది హాజరయ్యే భక్తులకు భోజన వసతి కల్పించామన్నారు. మహా పడిపూజకు కాంగ్రెస్ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, మాజీ మంత్రులు సునీతా లక్ష్మారెడ్డి, గీతారెడ్డి, జగ్గారెడ్డి, పొన్నం ప్రభాకర్, మధుయాష్కీ గౌడ్, రేవంత్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నందీశ్వర్ గౌడ్, సత్యనారాయణ, భిక్షపతి యాదవ్, ఉమ్మడి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాట శ్రీనివాస్ గౌడ్, బీజేపీ నాయకులు అంజిరెడ్డి తదితర ప్రముఖులు హాజరవుతారని రాజుగౌడ్ తెలిపారు. అరుణ్ గురుస్వామి ఆధ్వర్యంలో కేషవ్ గురుస్వామి, సుభాష్ గురు స్వామి పూజా కార్యక్రమం నిర్వహిస్తారని చెప్పారు. సిరిసిల్లాకు చెందిన జడల రమేష్, కోదాడకు చెందిన గజ్జల శ్రీను, కిస్మత్ పురకు చెందిన మన్నే ప్రవీన్ భజన బృందం అయ్యప్ప భక్తి గీతాలు ఆలపిస్తారని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజను విజయవంతం చేయాలని కోరారు.

'స్కీం వర్కర్లకు చట్టాన్ని అమలు చేయాలి'

సంగారెడ్డి రూరల్, జనవరి 5: స్కీం వర్కర్లకు చట్టాన్ని అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రమ డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని కేకే భవన్‌లో శుక్రవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 17న దేశవ్యాప్త సమ్మెను నిర్వహిస్తున్నామని తెలిపారు. వివిధ స్కీంల్లో పనిచేసే వారందరినీ కార్మికులుగా గుర్తించి కనీస వేతనతాలు రూ. 18 వేలు అందించాలన్నారు. 15న జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించి నిరసనలు తెలపాలన్నారు. ఈ సదస్సులో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజయ్య, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, టీమాస్ ఫోరం నాయకులు పాల్గొన్నారు.

'అందరి సహకారంతోనే గ్రామాభివృద్ధి'

గుమ్మడిదల, జనవరి 5: అందరి సహకారంతోనే గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మంబాపూరు గ్రామ సర్పంచ్ యాట నర్సమ్మ, ఎంపీటీసీ మంజుల పేర్కొన్నారు. శుక్రవారం మంబాపూర్‌లో గ్రామ సభను నిర్వహించారు. పలువురు గ్రామస్థులు పాల్గొని గ్రామంలో నెల కొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు నర్సింలు, శివకుమార్ రాజు ఈవో అండాలు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారంలో

జిన్నారం మండలంలోని నాలుగు గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించినట్లు ఆయా గ్రామ సర్పంచులు తెలిపారు. శుక్రవారం జిన్నారం, వావిలాల, గడ్డపోతారం, కొడకంచి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు ప్రభావతి, యాదగిరి, గోపమ్మ, రవీందర్ పాల్గొన్నారు.



గ్రామ సభలో పాల్గొన్న సర్పంచు తదితరులు

'మరుగుదొడ్డి నిర్మించుకోకుంటే ప్రభుత్వ పథకాలు కట్'



డాకూర్‌లో మరుగుదొడ్ల చైతన్య ర్యాలీ నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ ఏపీడీ విశ్వప్రసాద్

జోగిపేట రూరల్, జనవరి 5 : ఈనెల 26వరకు మరుగుదొడ్లు నిర్మించుకోకుంటే ప్రభుత్వం ద్వారా అందుతున్న వివిధ పథకాలు వర్తించవని స్వచ్ఛభారత్ ప్రాజెక్టు అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ విశ్వప్రసాద్ చెప్పారు. శుక్రవారం అందోల్ మండల పరిధిలోని డాకూర్, అక్సాన్‌పల్లి గ్రామాల్లో ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఆయన సూచించారు. ప్రజలు కూడా ఈ విషయంలో ముందుకు వస్తున్నట్లు ఆయన చెప్పారు. అందోల్ మండలంలో డాకూర్, అక్సాన్‌పల్లి, పోసానిపేట గ్రామాల్లో పనులు సాగుతున్నాయి. అవి పూర్తి అయితే మండలాన్ని బహిరంగ మల విసర్జన మండలంగా ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఏపీవో అర్చన, గ్రామ సర్పంచు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

మక్తఅల్లూర్‌కు బస్సు నడపండి: టీమాస్

కంది, జనవరి 5: మండల పరిధిలోని మక్త అల్లూర్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని టీమాస్ మండల కన్వీనర్ ఎంఏ ఖాజా డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మక్త అల్లూర్‌లో టీమాస్ కార్యకర్తలు పర్యటించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. గ్రామానికి బస్సు సౌకర్యంతో పాటు లైబ్రరీలో కనీస సౌకర్యాలు కరువయ్యాయని ఖాజా తెలిపారు. బస్సు సౌకర్యం లేని కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారన్నారు. అలాగే వీఆర్వో లేకపోవడంతో ఇబ్బందిపడుతున్నారన్నారు.

భక్తి మార్గాన్ని ప్రభోదించిన బందనవాజ్

▸▸ కులమతాలకతీతంగా ప్రార్థనలు ▸▸ రెండు రోజుల పాటు వేడుకలు ▸▸ ప్రత్యేక ఆకర్షణగా ఖవ్వాలి ▸▸ నేటి నుంచి ఇర్ఫానీ దర్గా 15వ ఉర్సు ఉత్సవాలు

సంగారెడ్డి రూరల్, జనవరి 5: మౌలానా అల్‌హజ్ హబీబ్ అహ్మద్ బిన్ ఉమర్ ఇర్ఫాని అలీ షా బందనవాజి తన 108 సంవత్సరాల జీవిత కాలంలో భక్తి, సన్మార్గాలను ప్రభోదించి సన్మార్గాన్ని చూపించారు. నీతి, నిజాయితీగా ఉంటూ ఎదుటి వారిపట్ల గౌరవ భావం కలిగి ఉండాలని, నిత్యం దైవారాధన చేస్తూ మంచిని పెంచాలని భోదించారు. మానవుడు సమాజంలో నైతిక విలువలు కలిగి ఉండకుండా ఇతరులను ద్వేషిస్తూ, బాధకలిగించే వారికి తన భోదనలతో సన్మార్గంలో నడిపించారు. ప్రతి ఏడాది జనవరిలో రెండు రోజుల పాటు నిర్వహించే ఇర్ఫానీ దర్గా 15వ ఉర్సు వేడుకలు ఈ నెల 6, 7 తేదీల్లో నిర్వహిస్తున్నారు. మొదటి రోజు 6వ తేదిన స్థానిక జామీయ మసీదు జిల్లా పాత జైలు వద్ద నుంచి సంగారెడ్డి పట్టణంలోని ప్రధాన రహదారుల మీదుగా గంధం ఊరేగింపుతో దర్గాకు వస్తారు. అదే రోజు రాత్రి కవి సమ్మేళనం నిర్వహిస్తారు. రెండో రోజు 7వ తేదిన సాయంత్రం దీపారాధన, మహిఫిలే సమా (ఖవ్వాలి) నిర్వహిస్తారు. ఈ దర్గా ఉర్సు ఉత్సవాల్లో కులమతాలకతీతంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి మొక్కులను తీర్చుకుంటారు. ఇర్ఫానీ దర్గా ఉర్సు ఉత్సవాలకు సంగారెడ్డి చుట్టూ పక్కల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలు మహారాష్ట్ర, కర్ణాటక, నాందెడ్, బీదర్, బస్మత్, పర్మని, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్, సిద్దిపేట, హైదారాబాద్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు హాజరై ప్రార్థనలు చేస్తారు.





సంగారెడ్డి మండలం కులబ్‌గూర్ శివారులోని ఇర్ఫానీ దర్గా, దర్గాలోని ఇర్ఫాన్ అలీ షా బందనవాజ్ సమాధి

తల్లి దండ్రుల పాదాల కిందనే స్వర్గం



మనకు జన్మనిచ్చిన తల్లి దండ్రుల పాదాల కిందనే స్వర్గం ఉంటుంది. తల్లిదండ్రులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించి మనం ఎన్ని నమాజులు, ప్రార్థనలు, పూజలు చేసినా వ్యర్థమే. యువ తరం చెడుని విడిచి మంచి మార్గంలో పయనిస్తూ దైవ భీతి కలిగి ఉండాలి. ఇర్ఫానీ దర్గా ఉర్సు ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బందనవాజ్ గారి ఆశీస్సులు పొందాలని కోరుతున్నాం.

– హకీమ్ ఉమర్‌బిన్ ఆహ్మద్,
దర్గా పీఠాధిపతి

రూ.10లక్షల ఎల్‌వోసీలను అందజేసిన ఎమ్మెల్యే

సదాశివపేట, జనవరి 5: సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజురైన రూ.10లక్షల ఎల్‌వోసీలను శుక్రవారం సదాశివపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతాప్రభాకర్ లబ్ధిదారులకు అందజేశారు. మల్కాపూర్‌కు చెందిన ఎక్కరి కావ్యకు రూ.3లక్షలు, ఫసల్‌వాడీకి చెందిన కె.మల్లేశంకు రూ.4.50 లక్షలు, సంగారెడ్డి పట్టణానికి చెందిన ఎండి.అబ్దుల్ సుభాన్‌కు రూ.2. 50 లక్షలను ఎమ్మెల్యే చింతాప్రభాకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండల అధ్యక్షుడు కొత్తకాపు శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ రాంరెడ్డి, వెంకటేశ్వర్లు, సంగారెడ్డి అధ్యక్షుడు మల్లాగౌడ్, నాయకులు ప్రేమానందం, రాజునాయక్, రాంచందర్, ప్రవీణ్‌గౌడ్ పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ఎల్‌వోసీలను అందజేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు జగ్గారెడ్డి శంకుస్థాపన

సంగారెడ్డి రూరల్, జనవరి 5: సంగారెడ్డి మండలం ఈశ్వరాపురం (ఇస్మాయిల్‌ఖాన్ పేట) గ్రామ పంచాయతీ పరిధిలోని గౌడిచర్ల గ్రామంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గౌడిచర్లలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తున్న జగ్గారెడ్డి ➤



కులబ్‌గూర్‌లో టీమాస్ ఫోరం పర్యటన

సంగారెడ్డి రూరల్, జనవరి 5: ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు శుక్రవారం కులబ్‌గూర్‌లో టీమాస్ ఫోరం పర్యటించి సమస్యలను తెలుకున్నారు. ఈ సందర్భంగా టీమాస్ ఫోరం జిల్లా నాయకుడు జి.సాయిలు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కులబ్‌గూర్ పంచాయతి పరిధిలోని సదాశివనగర్‌లో దళితవాడలో నేటికి సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించలేదని అన్నారు. సామాజిక న్యాయం సమగ్రాభివృద్ధి జరగాలని, అందుకే గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలపై సర్వే నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

'రేపు వీరశైవ జంగమ సమాజ ఆత్మీయ సమ్మేళనం'



మాట్లాడుతున్న వీరశైవ జంగమ సమాజం పట్టణ అధ్యక్షుడు వీరేశం

సంగారెడ్డి అర్బన్, జనవరి 5: వీరశైవ జంగమ సమాజ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సంగారెడ్డిలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం భవనంలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు ఎం.వీరేశం తెలిపారు. సంగారెడ్డిలోని పెద్ద మఠంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళనానికి జంగమ సమాజం రాష్ట్ర అధ్యక్షుడు విశ్వేశ్వరయ్య హాజరవుతారని తెలిపారు. అదే రోజు మఠం కల్యాణయ్యస్వామి స్వర్ణ కంకణ ధారణ కార్యక్రమం, పదవీ విరమణ పొందిన జంగమ సోదరులకు, నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాలుంటాయన్నారు. జిల్లాలోని జంగమ సోదరులు సకుటుంబ సమేత్తంగా ఉదయం 11గంటల వరకు హాజరై సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి శివకుమార్, ఉపాధ్యక్షుడు ప్రభాకర్, కోశాధికారి గంగాధర్, సభ్యులు సిద్ధేశ్వర్, బస్వయ్య, శివప్రసాద్, చండీశ్వర్, విశ్వప్రసాద్, సర్వేశ్వర్, మహేశ్వర్, శివకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చిమ్నాపూర్‌కు బస్సు నడపాలని గ్రామస్థుల ధర్నా

సంగారెడ్డి అర్బన్, జనవరి 5: కంది మండలం చిమ్నాపూర్ మదిర గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గ్రామస్థులు సంగారెడ్డిలోని డిపో మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రెండు రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన విద్యార్థిని సింధు బస్సు సౌకర్యం కల్పించాలని కొత్త బస్టాండ్ వద్ద చేయి కోసుకున్న విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆర్టీసీ అధికారులు స్పందించకపోవడంతో గ్రామస్థులతో కలిసి సింధు ధర్నా చేశారు. ఈ క్రమంలో డీపో మేనేజర్‌ను ఫోన్‌లో సంప్రదించగా చిమ్నాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని, కానీ కొద్ది సమయం ఇవ్వాలని చెప్పినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దుర్గయ్య, భిక్షపతి, నవీన్, శశికళ, సుశీల, నర్సమ్మ, శమంత తదితరులు పాల్గొన్నారు.



సింధుతో కలిసి ధర్నా చేస్తున్న గ్రామస్థులు

ప్రైవేటు ఉద్యోగులకు అండగా టీపీయూఎస్

సంగారెడ్డి రూరల్, జనవరి 5: ప్రవేటు ఉద్యోగులకు తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం (టీపీయూఎస్) అండగా ఉంటుందని ఆ సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి సూర్య కుమార్‌గౌడ్ అన్నారు. ఈశ్వరాపురం (ఇస్మాయిల్‌ఖాన్‌పేట) గ్రామ సమీపంలోని పేపర్ పరిశ్రమలో శుక్రవారం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు, వివిధ సంస్థల్లో ప్రవేటు ఉద్యోగులకు సంఘం అండగా నిలిచి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ నెల 7న హైదరాబాద్‌లోని తెలుగు లలిత కళాతోరణంలో సంఘం సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఈ సమావేశంలో కార్మికులు, ప్రైవేటు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పెద్దాసుపత్రిలో ఓపీ విభాగం మార్పు

సంగారెడ్డి అర్బన్, జనవరి 5: సంగారెడ్డిలోని జిల్లా కేంద్ర ఆస్పత్రి ఓపీ (ఔట్ పేషెంట్) విభాగాన్ని పాత భవనంలోని ల్యాబోరేటరీ విభాగం వైపు మార్చినట్లు సూపరింటెండెంట్ రాజుగౌడ్, ఆర్ఎంవో సంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్పత్రిలో ఫేస్ లిఫ్టింగ్ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో తాత్కాలిక మార్పులు చేసినట్లు పేర్కొన్నారు. ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు గమనించి వైద్యులు, సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

పట్టణంలో రెండో రోజు ఎన్‌సీడీ సర్వే

సంగారెడ్డి అర్బన్, జనవరి 5: సంగారెడ్డి పట్టణంలో రెండో రోజు ఎన్‌సీడీ సర్వే కొనసాగింది. ఈ ఎన్‌సీడీ సర్వేలో భాగంగా శుక్రవారం పట్టణంలోని సంతోష్‌నగర్, మంజీరనగర్, ఇందిరాకాలనీల్లో 30 ఏళ్లు దాటిన వారిలో క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత వ్యాధుల నివారణ కోసం వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించింది. వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ 30ఏళ్లు దాటిన వారికి స్క్రీనింగ్ చేశారు. అంతే కాకుండా ఇంటింటికి తిరుగుతూ జనాబా సర్వేను చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ అర్బన్ హెల్త్ సెంటర్ కమ్యూనిటీ ఆర్గనైజర్ అరుంధతి, వైద్య సిబ్బంది శిరీష, శిల్ప, హస్మ, శ్యామల, సంగీత, ప్రశాంతి, నాగమణి ఉన్నారు.

బీసీ ఐ.సం.స పట్టణ అధ్యక్షుడిగా వీరన్న



సంఘం పట్టణ అధ్యక్షుడిగా నియామక పత్రాన్ని అందుకుంటున్న వీరన్న

సంగారెడ్డి రూరల్, జనవరి 5: బీసీ ఐక్య సంఘర్షణ సమితి (బీ.సీ.ఐ.సం.స.) పట్టణ అధ్యక్షుడిగా వీరన్నను ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ యాదవ్ మాట్లాడుతూ బీసీలు ఐకమత్యంతో రాజకీయాల్లో అభివృద్ధి సాధించినప్పుడే మన సమస్యలను మనం పరిష్కరించుకోగలుగుతామన్నారు. అనంతరం సంఘం పట్టణ అధ్యక్షుడిగా వీరన్నకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు నారాయణ, కృష్ణ, మెగులయ్య, రాజు, ఎన్.రాజు పాల్గొన్నారు.

'ఖేడ్'లో ఘనంగా సంకష్టహర చవితి వేడుకలు

నారాయణఖేడ్: నారాయణఖేడ్ పట్టణ శివారులలోని శ్రీరమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయం ఆవరణలో గల బుద్ధి సిద్ధి వినాయకుడి ఆలయంలో శుక్రవారం సంకష్టహర చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి నెలలో పౌర్ణమి అనంతరం నాలుగో రోజు వచ్చే చవితిని సంకష్టహర చవితిగా వినాయకుడికి పూజలు చేస్తారు. వినాయకుడి సంకష్టహార చవితి ప్రీతీపాత్రమైన దినం. భక్తులు ఈ రోజున పూజిస్తే వినాయకుడు వారు కోరిన కోర్కెలు తీరుస్తాడనే ప్రతీథి ఉంది. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు చిన్ని మధుకర్ ఆధ్వర్యంలో గణపతి హోమం, అభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

చిన్నారులకు మద్యం విక్రయించినందుకు కేసు

నారాయణఖేడ్, జనవరి 5: నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ సాయి వైన్స్ మద్యం దుకాణంలో 15 ఏళ్ల బాలుడికి మద్యం విక్రయించినట్లు స్థానిక ఎక్సైజ్ సీఐ మహేశ్, ఎస్ఐ సూర్యప్రకాశ్‌లు శుక్రవారం తెలిపారు. నిబంధనల ప్రకారం 21 సంత్సరాల లోపు వారికి మద్యం విక్రయింయరాదని అయినప్పటికి శ్రీసాయి వైన్స్ వారు 15 సంవత్సరాల బాలుడికి మద్యం విక్రయిస్తుండగా స్టేట్ టాస్క్ ఫోర్స్ ఏఈఎస్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో దాడి చేసి పట్టుకున్నారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని, దుకాణదారుడికి జరిమాన రూ.లక్ష వరకు విధించనున్నట్లు వారు తెలిపారు.

ఆర్టీసీ కార్మికుల ధర్నా

నారాయణఖేడ్, జనవరి 5: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలతో ఆర్టీసీకి నష్టం వాటిల్లనుందంటూ శుక్రవారం నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎంయూ డిపో అధ్యక్ష కార్యదర్శులు బీఎస్‌రెడ్డి, నెహ్రూలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రవాణా రంగంలో మార్పులకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఈ విధానంతో ఆర్టీసీకి భారీ నష్టం వాటిల్లుతుందని, అందువల్ల కేంద్ర ప్రభుత్వం నూతన విధానాన్ని అమలు చేసే విషయాన్ని విరమించుకోవాలన్నారు. కార్యక్రమంలో టీఎంయూ నాయకులు అజం, కిషన్ ప్రసాద్, సంగమేశ్వర్, భాస్కర్, కేవీరెడ్డి ఉన్నారు.

గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ

కల్హేర్, జనవరి 5: గ్రామజ్యోతి పథకం క్రియాశీలక కమిటీలకు నిర్వహిస్తున్న శిక్షణలో భాగంగా శుక్రవారం సిర్గాపూర్ మండల పరిధిలోని బొక్కస్‌గాం గ్రామ కమిటీలకు కల్హేర్ మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి క్రియాశీలక కమిటీల పాత్ర కీలకమని ఆమె అన్నారు.

ప్రిన్సిపాల్ చేయి చేసుకున్నాడని

విద్యార్థుల ఆందోళన



ప్రిన్సిపాల్ చేయిచేసుకున్నాడని ఆందోళన చేస్తున్న విద్యార్థులు

నారాయణఖేడ్ , జనవరి 5: ఫీజు రీయింబర్స్మెంట్ ఆఫ్, టూషన్ ఫీజు చెల్లించాలని ప్రశ్నించినందుకు విద్యార్థిపై ప్రిన్సిపాల్ చేయి చేసుకున్నాడని ఆరోపిస్తూ శుక్రవారం నారాయణఖేడ్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రోడ్డెక్కి ఆందోళన చేశారు. నిజాంపేట నారాయణఖేడ్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేయడంతో గంట సేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇందుకు సంబంధించి కళాశాల విద్యార్థులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆర్టీఎఫ్ నిధులను ప్రభుత్వం గత సంవత్సరం అగష్టులో విడుదల చేయడంతో కళాశాల ఖాతాలో జమ అయ్యాయన్నారు. వాటిని తమ ఖాతాలో వేయాల్సి ఉన్నప్పటికి ప్రిన్సిపాల్ అనేక మార్లు అడిగినా ఆయన రేపుమాపు అంటూ కాలయాపన చేస్తున్నాడన్నారు. నాలుగు నెలల క్రితం ఈవిషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి సైతం తీసుకెళ్లామన్నారు. అయినప్పటికీ ప్రిన్సిపాల్ డబ్బులు ఇవ్వలేదన్నారు. దీంతో శుక్రవారం

▸▸ రాస్తారోకో.. స్తంభించిన ట్రాఫిక్

డిగ్రీ తృతీయ విద్యార్థి గాంధీ ప్రిన్సిపాల్ గదిలోకి వెళ్లి ఆర్టీఎఫ్ గదిలోకి వెళ్లి ప్రశ్నించడంతో ఆగ్రహించిన ఆయన విద్యార్థిపై చేయి చేసుకోవడంతో పాటు సిబ్బందితో బయటకు నెట్టించాడన్నారు. ఈ విషయమై మనస్థాపానికి గురైన గాంధీ కళాశాల పైఅంతస్తు నుంచి దూకేందుకు సైతం యత్నించడంతో సహచర విద్యార్థులు అడ్డుకొని ప్రిన్సిపాల్ వైఖరిని నిరసిస్తూ ఆందోళన దిగారు. ప్రిన్సిపాల్ చేయిచేసుకోవడంతో ఆందోళనకు దిగిన విద్యార్థులకు ఏబీవీపీ సంఘీభావం తెలిపింది. దీంతో గంటకు పైగా రాకపోకలకు అంతరాయం కలుగడంతో ప్రధాన రహదారిపై భారి ఎత్తున వాహనాలు నిలిచి పోయాయి. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ నరేందర్ విద్యార్థుల వద్దకు చేరుకోని వారికి నచ్చచెప్పి ఆందోళన విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ బాగ్ కోకన్వీనర్ దశరత్‌యాదవ్, బాధ్యులు


ఆందోళన చేస్తున్న విద్యార్థులకు నచ్చ చెబుతున్న అధ్యాపకులు

శ్రీశైలం, తుల్జారాం, సంతోశ్, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా ఈ విషయమై ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి మాత్రం కళాశాల పట్టణానికి దూరంగా ఉన్నందున ఇంటర్‌నెట్ సౌకర్యం లేదని, దీంతో ఆర్టీఎఫ్ చెల్లింపులో జాప్యం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే గాంధీ అనే విద్యార్థి క్రమ శిక్షణ రాహిత్యంతో తన గదిలోకి వచ్చి ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో బయటకు పంపించామన్నారు. తమ గదిలో సీసీ కెమెరాలు ఉన్నాయని, వీటి ఫుటేజీ ద్వారా వాస్తవాలు తెలుస్తాయన్నారు. తాను చేయి చేసుకోవడం అవాస్తవమన్నారు.

ప్రార్థనకు ఒకే ఒక్కరు

▸▸ అదీ విద్యా వలంటీరే

▸▸ కంగ్టి జడ్పీ హైస్కూలులో సమయపాలన పాటించని ఉపాధ్యాయులు

కంగ్టి, జనవరి 5: విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడానికి తోడు పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, ఈ విషయంలో హెచ్‌ఎంలు నిర్లక్ష్యం వీడాలని జిల్లా విద్యాశాఖాధికారి జారీ చేస్తున్న ఆదేశాలు బేఖాతరవుతున్నాయి. మండల కేంద్రమైన కంగ్టిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10 తరగతులకు గాను 535 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. ఇందుకు గాను 9 మంది రెగ్యులర్ ఉపాధ్యాయులతో పాటు మరో 9 మంది విద్యావలంటీర్లను నియమించారు. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికీ ఉపాధ్యాయులు, వలంటీర్లు సమయ పాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం ఏబీవీపీ బాధ్యులు ప్రార్థనా సమయంలో పాఠశాలను సందర్శించారు.


కంగ్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యావంటీర్ ఒక్కడే ప్రార్థన నిర్వహిస్తున్న దృశ్యం

ఈ క్రమంలో మొత్తం 18 మంది బోధన సిబ్బందికి గానూ కేవలం ఒకే ఒక్క విద్యావలంటీరు హాజరయ్యారు. ఇలా అయితే విద్యార్థుల భవిష్యత్తు ఏమిటని వారు ప్రశ్నించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచే విషయమై జిల్లా విద్యాధికారి కఠినంగా హెచ్చరిస్తున్నప్పటికీ సరిహద్దుల్లో ఉన్న కంగ్టిలో మాత్రం ఉపాధ్యాయులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ విషయమై జిల్లా విద్యాధికారితో పాటు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వారు పేర్కొన్నారు.

మూడు నిమిషాలే ఆలస్యమైంది: హెచ్‌ఎం

ఈ విషయమై 'ఆంధ్రజ్యోతి' హెచ్‌ఎం క్రిష్ణమూర్తిని ప్రశ్నించగా తనతో పాటు మిగతా సిబ్బంది మూడు నిమిషాలు ఆలస్యంగా పాఠశాల పరిసరాల్లోకి వచ్చాం. మార్గ మధ్యలో వాహన సమస్యతో ఆలస్యమైంది. 18 మందిలో ఒకరు పాఠశాల విధులపై వెళ్లగా మరో ఇద్దరు సెలవులో ఉన్నారన్నారు. 3 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన వారందరికీ ఒక పూట గైర్హాజరు వేశామని హెచ్‌ఎం క్రిష్ణమూర్తి తెలిపారు.

'ఆర్టీసీ బస్సులు రాజీవ్‌చౌక్ వరకు కొనసాగించాలి'


బస్సులను రాజీవ్ చౌక్ వరకు కొనసాగించాలని కోరుతూ ఖేడ్‌లో ఆర్టీసీ అధికారులకు వినతి పత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

నారాయణఖేడ్, జనవరి 5: ప్రయాణికులకు అనువుగా ఉండే విధంగా ఆర్టీసీ బస్సులను రాజీవ్ చౌక్ వరకు కొనసాగించాలని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం స్థానిక ఆర్టీసీ డీఎంకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వినోద్‌పాటిల్ మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌక్ అన్ని ప్రాంతాల ప్రయాణికులకు సౌలభ్యంగా ఉంటుందన్నారు. అయినప్పటికీ ఆర్టీసీ అధికారులు ఏక పక్షంగా రాజీవ్ చౌక్ వరకు బస్సులను నడుపకుండా బస్టాండు నుంచే రాకపోకలను కొనసాగిస్తుండడంతో మనూరు, కంగ్టి, సిర్గాపూర్, రాయిపల్లి రేగోడు ప్రాంతాల ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అందువల్ల ఆర్టీసీ బస్సులను రాజీవ్ చౌక్ వరకు నడపాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

చర్యలు తీసుకోవాలి

ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉన్నప్పటికి రాజీవ్ చౌక్ వరకు బస్సులు కొనసాగించకుండా ఇబ్బందులకు గురి చేయడం సరికాదని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఆనంద్ స్వరూప్ షెట్కార్ అన్నారు. ఆర్టీసీ అధికారులు ప్రయాణికులకు సౌలభ్యంగా ఉండే విధంగా మళ్లీ ఆర్టీసీ బస్సులను రాజీవ్ చౌక్ వరకు కొనసాగించాలన్నారు.

డివిజన్ స్థాయి దస్తూరి పోటీలు


డివిజన్ స్థాయి దస్తూరి తెలుగు రాత పోటీలకు ఎంపికైన ఖేడ్ విద్యార్థులు

నారాయణఖేడ్, జనవరి 5: విద్యార్థుల్లో తెలుగు రాతపై నైపుణ్యాన్ని పెంపొందింప చేయడం కోసం నిర్వహించిన మండల స్థాయి దస్తూరి పోటీల్లో పాల్గొన్న నారాయణఖేడ్ సంజీవన్‌రావుపేట విద్యార్థులు డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలల హెచ్‌ఎంలు అశోక్‌గౌడ్, దిల్‌దార్ అహ్మద్, మన్మథకిషోర్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నారాయణఖేడ్‌లో నిర్వహించిన పోటీలను ఎంఈవో విశ్వనాథం పర్యవేక్షనలో నిర్వహించగా స్థానిక జిల్లా పరిషత్ విద్యార్థిని పల్లవి, హరిశ్చంద్రప్రసాద్, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని భవానీ, సంజీవన్‌రావుపేట విద్యార్థిని మానసలు చక్కటి ప్రతిభ చూపి తాలూకా స్థాయికి ఎంపికయ్యారన్నారు. తాలుక స్థాయి దస్తురి పోటీల్లో పాల్గొడానికి ఎంపికైన విద్యార్థులకు ఉపాధ్యాయులు సిద్దారెడ్డి, విజయ్‌కుమార్, నాగభూషణం, పర్‌లాల్, నరేశ్ చారీలు అభినందించారు.

శిథిలావస్థలో పశువైద్యశాల



శిథిలావస్థకు చేరిన రాయికోడ్ పశువైద్యశాల

రాయికోడ్, జనవరి 5: ప్రతి సంవత్సరం పశుసంవర్ధక శాఖ అభివృద్ధికి కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయిస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా ఆచరణలో మాత్రం కనిపించడం లేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇందుకు నిదర్శనం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని ప్రభుత్వ పశువైద్యశాల కనీస మరమ్మతులకు కూడా నోచుకోవడం లేదు. ఈ భవనం నిర్మించి సుమారు 30సంవత్సరాలు కావడంతో భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దీంతో పశువైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ పరిస్థితి వర్షాకాలంలో మరింత దారుణంగా తయారవుతుంది. కొద్దిపాటి వర్షం కురిసినా భవనంలోకి నీరు చేరి అందులో ఉన్న మందులు, కంప్యూటర్ పరికరాలు పూర్తిగా తడిసిపోతున్నాయి.

భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో పశువైద్యాధికారులు, సిబ్బంది కార్యాలయంలో కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 10గ్రామాలకు చెందిన రైతులు తమ తమ పశువులను ఈ పశువైద్యశాలకు తీసుకువస్తుంటారు. భవనం శిథిలావస్థకు చేరడంతో రైతులు కూడా ఇబ్బందులకు గురవుతున్నారు. భవనం శిథిలావస్థకు చేరడంతో గ్రామస్తులు పలుమార్లు సంబంధిత శాఖాధికారులకు తెలియజేసిన ఇప్పటి వరకు స్పందించడంలేదు. దీంతో పశువైద్య సిబ్బంది ప్రతి రోజు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత శాఖాధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన భవనాన్ని కూల్చివేసి నూతన భవనాన్ని నిర్మించాలని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు.

నూతన పశువైద్య భవనాన్ని నిర్మించాలి



పశువైద్యశాల భవనాన్ని గత 30 సంవత్సరాల క్రితం నిర్మించడం తో ప్రస్తుతం భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. రాయికోడ్ చుట్టు పక్కల సుమారు 10 గ్రామాల రైతులు తమతమ పశువులను చికిత్సల నిమిత్తం తీసుకువస్తున్నారు. భవనం శిథిలావస్థకు చేరడంతో పాటు స్థలం సరిపోకపోవడంతో ఆరుబయట చెట్ల కింద పశువులను కట్టి చికిత్సలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా సిబ్బంది కూడా భవనంలో విధులు నిర్వహించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ స్థలంలో అన్ని హంగులతో నూతన భవనాన్ని నిర్మించి సిబ్బంది, రైతుల ఇబ్బందులను తొలగించాలి.

– ఎం.గుండప్ప, రాయికోడ్

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

జహీరాబాద్, జనవరి 5: ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో పీఆర్టీయూ యూనియన్ చేస్తున్న కృషి అమోఘమని జహీరాబాద్ డీఎస్పీ నల్లమల రవి అన్నారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలో పీఆర్టీయూ 2018 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు విద్యాబోధన చేయడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు వందశాతం అక్షరాస్యత సాధించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు తులసీరాంరాథోడ్, మొగులయ్య, శ్రీశైలం, చంద్రురాథోడ్, మోజస్, చంద్రశేఖర్, నర్సింహారెడ్డి, అశోక్, దేవిసింగ్, హీరాలాల్, శేకయ్య, నవాజొద్దీన్ పాల్గొన్నారు.

'అధికార పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

జహీరాబాద్, జనవరి 5: మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీడీపీ అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌చార్జి వై.నరోత్తం అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఉత్తమ్‌గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుపర్చడంలో విఫలమైందని అధికార పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం కులానికో పథకాన్ని ప్రవేశపెట్టి ప్రజలను మభ్యపెట్టే ఆలోచనలో ఉందని, ముందుముందు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని గుర్తుచేశారు. జహీరాబాద్ నియోజకవర్గంలో గ్రామగ్రామాన టీడీపీ బలమైన పార్టీగా ఉందన్నారు. రైతుల సంక్షేమం గురించి కృషి చేస్తామని చెబుతున్న ప్రభుత్వం చెరుకు రైతులకు మద్దతు ధర కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో గల నారింజవాగు ప్రాజెక్టు అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. టీడీపీ నాయకులు గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజా సమస్యలను గుర్తించడం జరుగుతుందన్నారు.

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

» ఎమ్మెల్సీ ఎండీ ఫరీదుద్దీన్


కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఎండీ ఫరీదుద్దీన్

జహీరాబాద్, జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ ఎండీ ఫరీదుద్దీన్ అన్నారు. శుక్రవారం జహీరాబాద్ మండలంలోని హోతి(కె) గ్రామ శివారులో గల మార్కెట్ కమిటీ గోదాం వద్ద కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పంట పండించడం ఒక ఎత్తైతే, అమ్ముకోవడం మరో సమస్యగా ఉండేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల బాధలను గుర్తించి దళారుల చేతుల్లో నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వమే రైతుల వద్ద గల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చిందన్నారు. ఈ ఏడాది పెసర్లు, మినుములు, సోయాబీన్, మొక్కజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు. ప్రస్తుతం కందులను కూడా సొసైటీల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చిందన్నారు. క్వింటాల్ కందుల ధర రూ.5450 చొప్పున రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికారులు సూచించిన విధంగా కందులను మార్కెట్‌కు తీసుకువస్తే గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నేరుగా రైతుల వద్ద నుంచే ధాన్యాన్ని కొనుగోలు చేయడం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా మారిందన్నారు. ఈ విషయాన్ని రైతులు గమనించి నాణ్యమైన ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాణిక్‌రావు, ఇప్పెపల్లి సొసైటీ చైర్మన్ సంజీవరెడ్డి, జడ్పీటీసీ కిషన్‌రావుపవార్, ఎంపీపీ చిరంజీవిప్రసాద్, మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్, రంజోల్‌వైజ్యనాథ్, మార్కెటింగ్ శాఖాధికారులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్‌లో

న్యాల్‌కల్: మండలంలోని ముంగి గ్రామ సమీపంలోని వ్యవసాయ గోదాం వద్ద శుక్రవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్సీ ఎండీ ఫరీదుద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని కొనియాడారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యార్థులకు అగ్నిప్రమాదాలపై అవగాహన

జహీరాబాద్, జనవరి 5: అనుకోకుండా జరిగే అగ్నిప్రమాదాలపై శుక్రవారం స్థానిక నారాయణ పాఠశాలలోని విద్యార్థులకు అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదాలు జరిగే తీరు, ప్రమాదాల్లో ఇరుక్కున్న వారిని రక్షించే విధానం, ఇళ్లలో గ్యాస్ లీకేజీ జరిగినప్పుడు, వరద నీటిలో కొట్టుకుపోతున్నప్పుడు, విద్యుత్ ప్రమాదాలు జరిగినప్పుడు వ్యవహరించే తీరును తెలియజేశారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు వ్యక్తులు మంటల్లో ఇరుక్కుపోతే ఆ ప్రమాదాన్ని ఎలా నివారించాలో నీటి ద్వారా ప్రత్యక్షంగా చూయించారు. ప్రమాదాలు జరిగినప్పుడు సందర్భాన్ని బట్టి ఎలా వ్యవహరించాలనే తీరుపై అవగాహన కల్పించారు.

'ప్రభుత్వ పథకాలను సద్వినియోగపర్చుకోవాలి'

రాయికోడ్, జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగపర్చుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని రాయికోడ్ గ్రామ సర్పంచ్ ముత్యాల కృష్ణ, ఎంపీటీసీ చేవెళ్ల విఠల్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పెద్ద ఆస్పత్రులకు వెళ్లలేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాల్లో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వారు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రజీదు, వీరపాల్, పంచాయతీ కార్యదర్శి సంగయ్య, కారోబార్ సత్తయ్య పాల్గొన్నారు.

సర్వర్ డౌన్‌తో ఖాతాదారులకు ఇబ్బందులు


సర్వర్‌డౌన్‌తో బ్యాంక్‌లో వేచి ఉన్న ఖాతాదారులు

కోహీర్, జనవరి 5: మండల పరిధిలోని దిగ్వాల్ గ్రామంలో గల ఎస్‌బీఐ బ్యాంక్‌లో రెండు రోజులుగా సాంకేతిక లోపాలతో సర్వర్ డౌన్ కావడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గురు, శుక్రవారాల్లో ఈ సమస్య నెలకొనడం వల్ల బ్యాంక్‌కు వచ్చిన ఖాతాదారులకు నిరాశ ఎదురైంది. చింతల్‌ఘట్, దిగ్వాల్, కొత్తూర్(డి), ఈదులపల్లి, చిల్కేపల్లి గ్రామాల నుంచి బ్యాంక్ సేవల కోసం వచ్చిన ఖాతాదారులకు కంప్యూటర్లు పనిచేయకపోవడంతో లావాదేవీలు నిలిచిపోయాయి. దీంతో లావాదేవీల కోసం వచ్చిన ఖాతాదారులు బ్యాంక్ వద్ద పడిగాపులుకాశారు. డిపాజిట్లు, విత్‌డ్రాలు, నూతన ఖాతాల కోసం వచ్చిన వారు ఇబ్బందులు పడ్డారు. అలాగే మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను చెల్లించేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో వారు చాలాసేపు బ్యాంక్ వద్ద వేచ చూసినా ఫలితం లేక పోవడంతో నిరాశతో వెనుతిరిగి వెళ్లిపోయారు.

పాఠశాలలను సందర్శించిన ఆర్వీఎం రాష్ట్ర పరిశీలకుడు


మద్రి పాఠశాలలో పిల్లలస్థాయిని అడిగి తెలుసుకుంటున్న రాష్ట్ర పరిశీలకుడు భానుప్రకాష్

కోహీర్, జనవరి 5: మండల పరిధిలోని గురుజువాడ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మద్రి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం రాజీవ్ విద్యామిషన్ రాష్ట్ర పరిశీలకుడు భానుప్రకాష్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బోధిస్తున్న త్రీ ఆర్స్ విధానంపై ఆయన ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలస్థాయిని గుర్తించి ఉపాధ్యాయులు వారికి అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు చదవడం, రాయడం, కూడిక, తీసివేత, గుణకారం, భాగారం తప్పనిసరిగా వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. గ్రేడ్ తక్కువగా ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి బోధన చేయాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్, గురుజువాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జిన్‌రాజ్ ఉన్నారు.


ప్రపంచంలో ఎత్తయిన జలపాతం?

భూమి - ఆవరణాలు

1. 1492లో భారతదేశానికి చేరాలని బయలు దేరిన కొలంబస్‌ది ఏ దేశం?
ఎ) స్పెయిన్ బి) పోర్చుగల్
సి) ఇంగ్లండ్ డి) ఇటలీ
2. ఐరోపా నుంచి పశ్చిమ దిశగా బయలుదేరిన కొలంబస్ ఏ దీవులకు చేరుకున్నాడు?
ఎ) ఇండోనేషియా బి) ఫిలిప్పీన్స్
సి) కరేబియన్ డి) జపాన్
3. భూమి ఎటువైపు భ్రమణం చేస్తుంది?
ఎ) పడమర నుంచి తూర్పునకు
బి) తూర్పు నుంచి పడమరకు
సి) ఉత్తరం నుంచి పశ్చిమానికి
డి) దక్షిణం నుంచి ఉత్తరానికి
4. ఉత్తర, దక్షిణ ధృవాల ద్వారా భూమి మధ్యగా గీసిన ఊహా రేఖను ఏమంటారు?
ఎ) కక్ష్య బి) అక్షం
సి) భూ నాభి డి) భూమధ్య రేఖ
5. 180^0 తూర్పు, పశ్చిమ రేఖాంశానికి మరోపేరు?
ఎ) గ్రినిచ్ రేఖాంశం బి) 0^0 రేఖాంశం
సి) అంతర్జాతీయ దినరేఖ డి) భూమధ్య రేఖ
6. వీటిలో భూమిని సమాన అర్ధగోళాలు చేసేది?
ఎ) గ్రినిచ్ రేఖ బి) భూమధ్య రేఖ
సి) అంతర్జాతీయ దిన రేఖ డి) 0^0 రేఖాంశం
7. 'లాటిట్యూడో' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
ఎ) లాటిన్ బి) గ్రీక్
సి) రోమన్ డి) అరబిక్
8. లాటిట్యూడ్ అంటే అర్థం?
ఎ) పొడవు బి) నిలువు
సి) దూరం డి) వెడల్పు
9. Hemisphereలో Hemi అంటే అర్థం?
ఎ) అక్షాంశం బి) రేఖాంశం
సి) సగభాగం డి) పావు భాగం
10. అక్షాంశాల్లో పొడవు అనే పదానికి సమాన అర్థం ఇచ్చే పదం?
ఎ) లాటిట్యూడ్ బి) లాటిట్యూడో
సి) లాంగిట్యూడ్ డి) మెరిడియన్
11. వీటిలో రేఖాంశాలకు సంబంధించి సరికానిది?
ఎ) ఇవి పూర్తి వృత్తాలు కావు
బి) ప్రతి రేఖాంశం ప్రతి అక్షాంశాన్ని ఛేదిస్తుంది
సి) మొత్తం రేఖాంశాలు 180
డి) లండన్‌లోని గ్రీన్‌విచ్ రేఖాంశాన్ని 0^0 రేఖాంశం అంటారు
12. వీటిలో అక్షాంశాలకు సంబంధించి సరికానిది?
ఎ) ఇవి సమాంతర వృత్తాలు
బి) ధృవాల వైపునకు వెళ్తున్న కొద్దీ చిన్నవిగా అవుతాయి
సి) వీటి సంఖ్య 180
డి) భూమధ్య రేఖకు ఉత్తర ధృవానికి మధ్య భాగాన్ని దక్షిణార్ధగోళం అంటారు
13. యాంటి మెరిడియన్ అంటే?
ఎ) 180^0 రేఖాంశం బి) 90^0 అక్షాంశం
సి) 60^0 అక్షాంశం డి) 0^0 రేఖాంశం
14. భూమి ఒక డిగ్రీ మేర కదలడానికి ఎంత సమయం పడుతుంది?
ఎ) 15 ని. బి) 30ని. సి) 1ని. డి) 4ని
15. మధ్యాహ్న రేఖలు అని వేటిని అంటారు?
ఎ) అక్షాంశాలు బి) రేఖాంశాలు
సి) ఆయన రేఖలు డి) ధృవాలు
16. గ్రీనిచ్ కంటే భారత కాలమానం?
ఎ) 5.30 గం. ముందు బి) 5.30 గంట వెనక
సి) 3.30గం. ముందు డి) 3.30 గంట వెనక
17. సముద్ర ప్రవాహాలు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ప్రవహించడాన్ని ఏమంటారు?
ఎ) పోటు పాటులు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) పైవేవీ కావు
18. సముద్ర ఉపరితల నీటి మట్టం హెచ్చు, తగ్గులను ఏమంటారు?
ఎ) పోటు పాటు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) అలలు
19. సముద్రంలో నీటి మట్టం ప్రతి రోజూ పెరగడాన్ని, తగ్గడాన్ని ఏమంటారు?
ఎ) పోటు పాటు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) అలలు
20. 'లితో' అంటే గ్రీక్ భాషలో అర్థం?
ఎ) బంతి బి) రాయి సి) నీరు డి) ఆవిరి
21. 'అట్మాస్ఫియర్'లో అట్మాస్ అనే గ్రీక్ పదానికి అర్థం?
ఎ) ప్రాణ వాయువు బి) నత్రజని
సి) జీవం డి) నీటి ఆవిరి
22. మధ్యధరా సముద్ర దీప స్తంభం అని ఏ అగ్ని పర్వతాన్ని అంటారు?
ఎ) మౌంట్ పీలే బి) ఫుజియమా
సి) స్ట్రాంబోలి డి) ఏదీ కాదు
23. 'కిలిమంజారో' అగ్ని పర్వతం ఏ దేశంలో ఉంది?
ఎ) జపాన్ బి) ఇటలీ
సి) ఈక్వెడార్ డి) టాంజానియా
24. వీటిలో భారతదేశంలోని అగ్ని పర్వతం?
ఎ) నార్కొండం బి) మౌంట్ వెసువియస్
సి) మాయన్ డి) కోటోపాక్సి

టిఆర్‌టి - 2017

సోషల్ స్టడీస్ కంటెంట్



25. సజీవంగా ఉన్న 3/4వ వంతు అగ్ని పర్వతాలు ఏ మహా సముద్ర అంచున ఉన్నాయి?
ఎ) హిందూ బి) అట్లాంటిక్
సి) ఆర్కిటిక్ డి) పసిఫిక్
26. ఉష్ణోగ్రతల్లో మార్పుల వల్ల శిలలు బలహీనమై, పగిలిపోయే ప్రక్రియను ఏమంటారు?
ఎ) క్రమక్షయం బి) రవాణా
సి) శిలాశైథిల్యం డి) నిక్షేపణ
27. గాలి, నీటి శక్తుల కారణంగా భూమి ఉపరితలంపై పొరలు కొట్టుకుపోవడాన్ని ఏమంటారు?
ఎ) క్రమక్షయం బి) రవాణా
సి) శిలా శైథిల్యం డి) నిక్షేపణ
28. కొలొరాడో నది ప్రత్యేకత?
ఎ) యూరప్‌లో అతి పెద్దనది
బి) అతిపెద్ద జలపాతాన్ని కలిగి ఉంది
సి) అతి పెద్ద అగాధ ధరిని కలిగి ఉంది
డి) ఏడారి ప్రాంతంలో ప్రవహించేది
29. గోదావరి నదిపై బైసన్ గార్జ్ ఎక్కడుంది?
ఎ) రాజమండ్రి బి) పాపికొండలు
సి) బాసర డి) కందకుర్తి
30. నదులు V ఆకారం లోయను ఎక్కడ ఏర్పాటు చేస్తాయి?
ఎ) పర్వత ప్రాంతాల్లో బి) మైదాన ప్రాంతాల్లో
సి) సముద్ర తీరాల్లో డి) పైవేవీ కావు
31. ప్రపంచంలో ఎత్తయిన జలపాతం?
ఎ) నయాగరా బి) ఎంజెల్
సి) టుగెలా డి) జోగ్
32. ఎంజెల్ జలపాతం ఏ నదిపై ఉంది?
ఎ) చురుణ్ బి) అమెజాన్
సి) ఓల్గా డి) నైలు
33. భారతదేశంలో ఎత్తయిన జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
ఎ) మహానది బి) దామోదర్
సి) శబర్మతి డి) శరావతి
34. వీటిలో ప్రపంచంలో అతిపెద్ద డెల్టాను కలిగి ఉన్న నది?
ఎ) గంగా బి) సింధూ
సి) గోదావరి డి) కృష్ణా
35. U ఆకారపు లోయలను ఏర్పాటు చేసేవి?
ఎ) నదులు బి) సముద్రాలు
సి) గాలులు డి) హిమానీ నదాలు
36. ట్రోపో ఆవరణం సగటు ఎత్తు ఎన్ని కి.మీ.?
ఎ) 8 బి) 10 సి) 13) డి) 18
37. ట్రోపో ఆవరణం ఎత్తు ఎక్కువగా ఎక్కడ ఉంటుంది?
ఎ) భూమధ్య రేఖ బి) ధృవాలు
సి) ఆయన రేఖలు డి) పైవన్నీ
38. నీటి బిందువులు, బాష్పీభవనం, అవపాతం ఏ పొరలో కనిపిస్తాయి?
ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) థర్మో డి) మిసో
39. అన్నిటి కంటే పైన ఉండే ఆవరణం?
ఎ) స్ట్రాటో బి) మిసో సి) థర్మో డి) ఎక్సో
40. ఓజోన్ పొర ఏ ఆవరణంలో ఉంటుంది?
ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) థర్మో డి) మిసో
41. అయానో ఆవరణం అని దేనికి పేరు?
ఎ) మిసో బి) థర్మో సి) ఎక్సో డి) స్ట్రాటో
42. వీటిలో ఎత్తుకు వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గే ఆవరణం?
ఎ) స్ట్రాటో బి) మిసో సి) థర్మో డి) ట్రోపో
43. 'సాధారణ క్షీణతక్రమం' అంటే?
ఎ) పైకి వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గడం
బి) వాతావరణ పీడనం క్రమంగా క్షీణించడం
సి) గాలిలో నీటి ఆవిరి శాతం తగ్గడం
డి) ఉష్ణోగ్రలు వేగంగా తగ్గడం
44. వీటిలో సమశీతోష్ణ మండలాల్లో వీచే పవనాలు?
ఎ) వ్యాపార పవనలు బి) పశ్చిమ పవనాలు
సి) ధృవ పవనాలు డి) ఆగ్నేయ పవనాలు
45. 'మౌసమ్' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
ఎ) హిందీ బి) గ్రీక్ సి) అరబిక్ డి) దోమన్
46. 'చినూడ్' అనే పదానికి అర్థం?
ఎ) భారీ వర్షం బి) మంచును తినేది
సి) మంచు తుపాను డి) వడగాలులు
47. ఆల్ప్సు పర్వతాల మీదుగా వీచే ఉష్ణ పవనం?
ఎ) చినూక్ బి) ఫోన్ సి) లూ డి) ఫ్యూనా
48. భారతదేశంలో మే-జూన్ నెలల్లో వీచే పవనాలు?
ఎ) పాంపెరొ బి) ఫ్యూనా సి) చినూక్ డి) లూ
49. బాగా ఎత్తులో ఉన్న మేఘాలను ఏమని పిలుస్తారు?
ఎ) సిర్రస్ బి) క్యుములస్
సి) నింబస్ డి) స్ట్రాటస్
50. ఒరోజెనిక్ వర్షపాతం అని దేనిని అంటారు?
ఎ) సంవాహన వర్షపాతం బి) పర్వతీయ వర్షపాతం
సి) చక్రవాత వర్షపాతం డి) పైవేవీ కావు
51. సైక్లోన్ అనే ఇంగ్లీష్ పదానికి మూలమైన గ్రీక్ పదం 'కైక్లోన్' అంటే అర్థం?
ఎ) తుఫాను
బి) చక్రీయ వర్షపాతం
సి) తిరుగుతున్న
డి) భారీ వర్షం
52. వాతావరణంలో అదృశ్యంగా ఉన్న నీటి ఆవిరిని ఏమంటారు?
ఎ) ద్రవీభవనం
బి) బాష్పీభవనం
సి) ఆర్ద్రత
డి) అవపాతం



నూతిపల్లి బాలరాజ్
స్కూల్ అసిస్టెంట్

53. అవపాతం ఏ రూపంలో ఉంటుంది?
ఎ) వర్షం బి) మంచు
సి) తుషారం, వడగండ్లు డి) పైవన్నీ
54. గాలి వేగాన్ని కొలిచే పరికరం?
ఎ) హైగ్రో మీటర్ బి) అనిమో మీటర్
సి) స్పీడో మీటర్ డి) భారమితి
55. ఆక్స్‌భౌ సరస్సులు వేటి ద్వారా ఏర్పడతాయి?
ఎ) గాలి ప్రవాహాలు బి) క్రమక్షయం
సి) నదీ ప్రవాహాలు డి) సముద్ర ప్రవాహాలు
56. జెట్ విమానాలు ఎగరడానికి అనుకూలమైన పొర?
ఎ) ట్రోపో ఆవరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) మిసో ఆవరణం డి) థర్మో ఆవరణం
57. పశువులకిచ్చే ఔషధాల్లో డైక్లోఫినాక్‌ను వాడటం వల్ల అంతరించే స్థితికి చేరిన జాతి?
ఎ) పిచుకలు బి) రాబందులు
సి) చిరుతలు డి) పైవన్నీ
58. క్యోటో ప్రోటోకాల్ తీర్మానం చేసిన సంవత్సరం?
ఎ) 1995 బి) 1997 సి) 2000 డి) 2002
59. క్యోటో ప్రోటోకాల్ ప్రకారం హరిత గృహ వాయువును ఎంత శాతం కంటే తక్కువ చేయాలని తీర్మానించారు?
ఎ) 2 బి) 3.7 సి) 5.2 డి) 6.4
60. ఏ గడ్డి భూములను యురేషియాలో 'స్టెప్పీలు' అంటారు?
ఎ) ఉష్ణమండల బి) సమశీతోష్ణ మండల
సి) టండ్రా డి) పైవేవీ కావు

Answers

1) డి	13) ఎ	25)డి	37) ఎ	49) ఎ
2) సి	14) డి	26)సి	38) ఎ	50) బి
3) ఎ	15) బి	27)ఎ	39) డి	51) సి
4) బి	16) ఎ	28)సి	40) బి	52) సి
5) సి	17) బి	29)బి	41) బి	53) డి
6) బి	18) సి	30)ఎ	42) డి	54) బి
7) ఎ	19) ఎ	31) బి	43) ఎ	55) సి
8) డి	20) బి	32) ఎ	44) బి	56) బి
9) సి	21) డి	33) డి	45) సి	57) బి
10)సి	22) సి	34) ఎ	46) బి	58) బి
11) సి	23) డి	35) డి	47) బి	59) సి
12) డి	24) ఎ	36) సి	48) డి	60) బి

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650

జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్ప్చర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ **చివరి తేదీ:** 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084

చిరునామా: Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075 **వెబ్‌సైట్:** www.ccrtindia.gov.in

ఫెలోషిప్స్

ఎన్‌ఐటి రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జూనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

జూనియర్ రీసెర్చ్ ఫెలో: 01

అర్హత: ఎంటెక్/ఎంఇ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్)

ఫెలోషిప్: మొదటి రెండు సంవత్సరాలు రూ.25,000. చివరి సంవత్సరం రూ.28,000.

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 10

చిరునామా:
Asst. Registrar, SRICCE,
National Institute of Technology,
Rourkela–769 008

వెబ్‌సైట్:
http://nitrkl.ac.in/OldWebsite/Jobs_Tenders/5ProjectFellowships/Default.aspx

SSC CGL TIER-II *MODEL PAPER*

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (1-20): The first and the last parts of the sentence are numbered 1 & 6. The rest of the sentence is split into four parts and named R Q, R, and S. These four parts are not given in their proper order. Read the sentence and find out which of the four combinations is correct. Then find the correct answer and indicate it in the Answer Sheet.

1. Today, the earth has many satellites besides the moon.
P. But the pull of the earth keeps them from doing so.
Q. The artificial satellites do not fall because they are going too fast to do so.
R. They are the artificial satellites made by man and very much smaller than the moon.
S. As they speed along, they tend to go straight off into space.
6. As a result, they travel in an orbit round the earth,
(A) QPSR (B) PRQS (C) SPQR (D) RQSP

2. 1. Love is one of the earliest of human passions.
P. It is also one of the sweetest.
Q. Love should be directed towards a worthy object.
R. But, like all strong passions it may, if not well regulated and controlled, lead us into misery.
S. Or it will prove in the end a source of bitterness.
6. Love, moreover, looks forward to reciprocation,
(A) RQPS (B) PRQS (C) PQSR (D) QRPS

3. 1. A rocket, burns a fuel that makes a great deal of gas at the back of the rocket.
P. Ordinary fuel will burn only in air, because it needs the oxygen in the air.
Q. A rocket can, therefore, travel outside the atmosphere in space where there is no air.
R. This gas pushes against the rocket and sends it forward.
S. However, rocket fuels have their oxygen in them and so they burn without air.
6. In fact, it will travel faster in space than in the air because the friction of the air is not there to slow it down.
(A) QSRP (B) RPSQ (C) SQRP (D) PRQS

4. 1. Some of the other patrons are even more of a problem than the theatre itself.
P.They make noises and create disturbances at their seats.
Q. Some act as if they were at home in their own living room watching the TV set.
R. People are often messy, so that you're constantly aware of all the food they're eating.
S. Many people in the theatre often show themselves to be inconsiderate.
6. People are also always moving around near you,creat ing a disturbance and interrupting your enjoyment of the movie.
(A) SPQR (B) PSRP (C) QRSP (D) RSQP

5. 1. A friend's rudeness is much more damaging than a stranger's.
P. You feel hurt instead of angry.
Q. You feel that you're being taken for granted
R. When a friend says sharply. "I don't have time to talk to you now."
S. When a friend shows up late for lunch or a shopping trip, with no good reason.
6. Friends, after all, are supposed to make up for the thoughtless cruel ties of strangers.
(A) RPSQ (B) PRSQ (C) SPQR (D) QSPR

6. 1. Even though
P. the movie 'Avatar'
Q. at the Box Office
R. is doing wonders
S. some depict the movie as
6. being racist.
(A) SRPQ (B) PRQS (C) QSPR (D) RSPQ

7. 1. The dollar has been
P. and markets
Q. weak for months
R. have been fretting
S. over a host of
6. potential economic worries.
(A) PQRS (B) SRPQ (C) QRPS (D) QPRS

8. 1. Miffed over the issue
P. of not being given
Q. Chetan Bhagat continues
R. to spew anger
S. credit for the film '3 Idiots'
6. through his blog.
(A) RSPQ (B) PSQR (C) SPQR (D) SRPQ

9. 1. The developer of
P. leading real estate
Q. one of the
R. is Emma properties
S. the Burj Dubai project
6. developers in Dubai.
(A) PQSR (B) QSRP (C) SRQP (D) PSRQ

10. 1. The agencies shall submit the bid documents
P. their technical bid
Q. along with definite
R. documentary proof of
S. eligibility criteria in
6. as clearly mentioned.
(A) QRSP (B) QPRS (C) SRPQ (D) PQSR

11. 1. The Indian hockey players
P. have refused
Q. the training camp
R. to attend
S. and have gone
6. on an indefinite strike.
(A) QPSR (B) SRPQ (C) PQRS (D) PRQS

12. 1. Though things are
P. slowly fading away
Q. looking a little brighter
R. and recession is
S. the job market still remains
6. a little volatile.
(A) SRPQ (B) QRPS (C) SPQR (D) PQSR

13. 1. Inherited $ 3000 but it was not sufficient to start a zoo.
P. I discovered that most dealers would cram twenty creatures into a cage.
Q. So I decided to become an animal collector for zoos.
R. If they survived, they increased the price of the survivors.
S. But it proved to be a short lived career.
6. My cages were spacious and the animals well looked after: so I lost all my money.
(A) SQPR (B) QPSR (C) QSPR (D) PQSR

14. 1. It was not the sort of prize one could carry home at short notice.
P. However, they could make an exception in my case.
Q. He pointed at a notice that winners had to remove their prizes immediately.
R. They agreed to keep the engine at the grounds for a few days.
S. So I asked the showman if he could help me to transport it.
6. Then I would have to make my own arrangements to take it out.
(A) RSQP (B) SQPR (C) PRSQ (D) QSRP

15. 1. One day at school, Newton was kicked by a bigger boy from a higher class.
P. He also decided to beat him at lessons, and this made him study harder.
Q. So he turned on the bigger boy and gave him a good beating.
R. The kicking made Newton very angry.
S. After that he improved in his studies.
6. Perhaps the big boy who kicked Newton did a service to the world.
(A) QRSP (B) SPRQ (C) RSPQ (D) RQPS

16. 1. Newton's head was so full of ideas that he was often quite lost in his thoughts.
P. For a long time his guests waited for him to return.
Q. Soon the wine, the dinner and the guests were all forgotten.
R. Once, when he was entertaining some guests, he went out of the room to fetch some wine.
S. On his way to the wine cellar he passed his work table.
6. They searched and found him hard at work in his study.
(A) SQRP (B) RSQP (C) QPSR (D) PSRQ

17. 1. Socrates
P. never to make
Q. a great Greek Philosopher
R. and had resolved
S. tried hard to control himself
6. a show of his temper.
(A) SRPQ (B) QSRP (C) QSPR (D) PQRS

18. 1. Most editors
P. set aside pages or columns
Q. of magazines and newspapers
R. on events of the day
S. for letters of comment
6. or on articles in the publication.
(A) PQRS (B) QPSR (C) QPRS (D) RPQS

19. 1. Life was
P. had a way of leaving
Q. interests that Ross
R. the work for his examinations
S. so full of other
6. to the last minute.
(A) PRQS (B) SQPR (C) RQSP (D) SRQP

20. 1. My aunt and mother
P. to buy sweet-sour candies
Q. just to get
R. give us money
S. rid of us
6. in the afternoon.
(A) PQRS (B) RPQS (C) QRPS (D) SRPQ

Directions (21-40): Find out which part of a sentence has an error and blacken the oval (⬬) corresponding to the appropriate letter (A, B, C). If a sentence is free from error, blacken the oval corresponding to (D) in the Answer Sheet.

21. Not only most of the popular tele-serials in India are illegical (A) / in their story line (B) / but also crude in their presentation. (C) / No error (D).
22. I am trying to convince my brother (A) / for the last two days to come (B) / and live with me till father's anger cools down. (C) / No error (D).
23. It is a pity that a son (A) / born from very good parents (B) / should live a life of misery and deprivation of the worst order. (C) / No error (D).
24. I would have asked my friend (A) / to leave my house at once(B) / if my father would not have been at home and awake. (C) / No error (D).
25. My friends Rishi and Sohan (A) / are very industrious and sincere (B) / but I like the latter most. (C) / No error (D).
26. At night, a galaxy of stars are seen in the sky (A) / but in the light of the sun (B) / we are unable to see them. (C) / No error (D).
27. Nothing but books were set on fire in the building (A)/and other things (B) / remained intact. (C)/No error (D).
28. Cannot you see that the gentry (A) / is objecting to loud music ? (B) / You cannot play loud music here. (C) / No error (D).
29. Sir, your responsibilities includes (A) / working with the editors on all aspects (B) / of the editorial process. (C) / No error (D).
30. Please never insist to go out alone (A) / or I will have to (B) /lock you in the room. (C) /No error (D).
31. Reformatory measures adopted by the government (A)/ indicate that 1991 marked (B) / the end of an era. (C) / No error (D).
32. While grouping the words (A) / care have been taken to include the role (B) /that grammar plays in a language. (C) / No error (D).
33. Between the years 2000 from 2003 (A) /I worked as (B)/ the centre head of a small institute. (C)/No error (D).
34. She dare not to go out in a dark night, (A) / because she is a very (B) / timid kind of creature. (C)/No error (D).
35. Distrust seems to be a factor (A) / borne out of (B) / prevailing circumstances. (C) / No error (D).
36. America is neither in favour of arms race (A) / or in favour of (B) / simple nuclear disarmament. (C) / No error (D)
37. Naturalisation is the (A) / process by which (B) / a immigrant becomes a citizen of his new country. (C) / No error (D).
38. A high fat diet not only increases the risks (A) / of heart ailments (B) / however also that of other disorders. (C) / No error (D).
39. When two vowel sounds occurs in direct succession, (A) / the transition between them (B) / is often difficult to make.(C) / No error (D).
40. The perquisites was paid to (A) / avoid the impasse altogether, (B) /and to facilitate smooth functioning of the organization. (C) / No error(D).

KEY						
		11. D	17. B	23. B	29. A	35. B
1. D	6. B	12. B	18. B	24. C	30. A	36. B
2. B	7. D	13. C	19. B	25. C	31. B	37. C
3. B	8. B	14. B	20. B	26. A	32. B	38. C
4. C	9. C	15. D	21. A	27. A	33. A	39. A
5. A	10. A	16. B	22. A	28. *	34. A	40. A

(*): 'are' in place of 'is' as genttry is plural noun. Change 'cannot' into 'can't'

పై ప్రశ్నపత్రాన్ని 'నంద్యాల అకాడమి' నిపుణుల బృందం రూపొందించింది.

(మిగతా రేపటి పేజీలో)

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు



ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.

వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16
వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/



లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

● బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.

● కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.

ఈ షోకు 'లైట్‌అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.

● కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.

● ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

✧ లైట్‌అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.
✧ 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.
✧ నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.
✧ 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

● బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.
● ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.
● ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.

నోరు తిరుగుతోందా?

How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?




పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?



పజిల్ పూరించండి



పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెర్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడుతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.

జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▶..............
2. భవంవై ▶..............
3. శ్చితానిర్థం ▶..............
4. ధుబంత్రులుమి ▶..............
5. కరాపోలుక ▶..............

ఆణిముత్యం

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.




జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

1. మహాత్మాగాంధీ	ఎ. శక్తిస్థల్
2. జవహర్‌లాల్‌నెహ్రూ	బి. విజయ్‌ఘాట్
3. లాల్‌బహదూర్ శాస్త్రి	సి. రాజ్‌ఘాట్
4. ఇందిరాగాంధీ	డి. శాంతివనం
5. బాబూ జగ్జీవన్‌రామ్	ఇ. చైత్రభూమి
6. బి.ఆర్. అంబేద్కర్	ఎఫ్. సమతాస్థల్

పదాలు కనుక్కోండి

shoe
duck
doll
globe
block
green



x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్



1. LICPOE ________
2. IRF ________
3. RICME ________
4. MMCOISIONRE ________
5. SPINEORCT ________

దారి కనుక్కోండి




ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. కుక్క
2. DOG
3. कुत्ता



నీడలు గుర్తించండి



జవాబులు

పజిల్ పూరించండి : 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), **జతపరచండి:** 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, **పొడుపు కథ :** మేఘం, **జంతర్‌మంతర్ :** 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.15,1.00,3.45,6.30,8.30,11.00	అమీర్‌పేట్ - 1.30,7.45,10.45	దిల్‌సుఖ్‌నగర్- 1.15,8.00,10.45	ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 11.15,6.15
PVR 10.45,1.50,7.35,10.40	శామీర్‌పేట్ - 10.00,4.15,10.30	ఎ/సి - 11.00,6.00,9.15	Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15
PVR బంజారాహిల్స్ 10.45,7.45,11.00	Cine Planet కొంపల్లి - 1.25,7.25,10.10	ASIAN - 10.40,1.40,7.20,10.30	MULTIPLEX ఎల్.బినగర్ - 1.50,7.30,10.20
PVR 10.35,4.25,7.45,10.50	Cinépolis 10.15,1.15,7.10,10.10	ASIAN - 10.30,4.40,7.20,10.30	ASIAN చింతల్ - 11.15,6.15
PVR 10.05,1.10,4.50,7.55,11.00	Cinépolis 10.15,1.15,7.15,10.15	CINEPRIDE - 11.30,2.30,6.30,9.30	ASIAN హన్మకొండ 1.25,7.05,10.15
INOX కాచిగూడ - 1.15,4.15,7.20	Cinépolis అత్తాపూర్ - 10.00,1.00,9.30	ASIAN అత్తాపూర్ - 10.40,4.50,7.20	GEETHA ASIAN నిజామాబాద్ 1.20,4.20,7.15,10.10
INOX బంజారాహిల్స్-4.25,7.15,10.30	TIVOLI సికింద్రాబాద్ 4.00,7.30	ASIAN RADHIKA 10.30,1.40,7.20,10.30	ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15

సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సీ 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
విమల్ 70 - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | దేవి ఎ/సి - జనగాం | రామకృష్ణ - షాద్‌నగర్ | నటరాజ్ - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజిపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
మహేశ్వరి - బాన్సువాడ
మెహరంగా - పసర

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తాల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
రాఘవేంద్ర - దేవరకద్ర

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
మల్లీశ్వరి - తిరుమలగిరి
లక్ష్మి - యాదగిరిగుట్ట

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల - సిసి నస్పూర్

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి

సంక్రాంతి శుభాకాంక్షలతో...
ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

శివపార్వతి 70 ఎ/సి - కూకట్‌పల్లి
వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట
Cinetown MIYAPUR సినీటౌన్ ఎ/సి - మియాపూర్
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN RADHIKA రాధిక మల్టీప్లెక్స్ ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్	ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	ఎస్2 సినిమాస్ - వరంగల్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	

శ్రీ చాముండేశ్వరీ ఆలయ వార్షికోత్సవాలు

చిలప్‌చెడ్, జనవరి 5: దక్షిణ భారతదేశంలోనే రెండో పెద్ద చాముండేశ్వరీగా పేరుగాంచిన శ్రీచాముండేశ్వరీ ఆలయ వార్షికోత్సవాలు 6వ తేదీ నుంచి ప్రారంభ మవుతుందని ఆలయ సేవా సమితి శాక్త మండలి సభ్యులు తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మొదటి రోజైన శనివారం గణపతిపూజ, స్వస్తి వచనము, అఖండ దీపారాధన, కలశస్థాపన, మహాచండి పారాయణము, ఆది వారం మహాచండి హవనము, సోమవారం మహాపూజ, మహానివేదన, పూర్ణా హుతి, హారతి, తీర్థప్రసాద వితరణ ఉంటాయని వారు అన్నారు. ఈ కార్యక్రమా నికి జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దీవెనలు పొందాలని కోరారు.



వెంకటాద్రి 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

మూసాపేట్ ఎ/సి - 11.30AM
BVK - ఎల్.బి.నగర్ 4.30PM
అంజలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
సప్న 35 - ఆబిడ్స్ 2.30,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
SARTHAK MOVIES



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

లక్ష్మీకళ - మూసాపేట్ 11.0,2.30,6.00,9.30
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00

ASIAN - 10.30,1.30,4.50,7.30,10.20	PRASADS 11.15,2.15,8.05,11.05	Cine Planet ఎ/సి - 10.30,4.20,7.30
ASIAN కూకట్‌పల్లి - 10.40,1.40,10.40	INOX 11.15,4.35,10.10	దిల్‌సుఖ్‌నగర్ - 11.00,1.45,7.15
ASIAN ఎ/సి - 10.35,4.30,10.30	INOX కాచిగూడ - 4.15,10.00	11.15,2.00,6.15,9.15
ASIAN కాప్రా - 1040,4.40,7.30	అమీర్‌పేట - 10.15,4.15,10.35	Cinetown మియాపూర్ - 11.15,6.15
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 11.00,6.00	శామీర్‌పేట - 4.30,10.20	MULTIPLEX ఎల్.బి.నగర్ 11.10,4.40,7.15
ASIAN చందానగర్ - 11.30,2.30,6.30	Cinepolis కూకట్‌పల్లి - 2.35,8.00	ASIAN హన్మకొండ - 10.50,1.45,7.30
PVR 11.00,4.30,10.50	Cinepolis సిసిపిఎల్ - 2.35,7.35	GEETHA ASIAN నిజామాబాద్ - 10.40,1.30,7.30
PVR బంజారాహిల్స్ 1.30,7.35	Cinepolis అత్తాపూర్ - 2.35,8.00	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
PVR 11.15,4.30,10.40	TIVOLI - 11.00,7.20,10.00	ఎస్‌వి సినిమాస్ - వరంగల్
PVR 11.00,1.30,5.15,11.00		

ఏషియన్ స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట 6.15,9.15
ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
సప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలెక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్ 11.30,2.30,6.15,9.15
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
అలంకార్ ప్రతాప్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విష్ణు 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
సత్యం 70 ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
BR హైటెక్ 70 - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

ASIAN ENTERPRISES RELEASE

నేడే చూడండి SUPERHIT



దేవి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15 AM
స్వప్న 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 11.30AM
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.15AM
గెలాక్సీ 70 ఎ/సి - టోలిచౌకి 11.00AM
రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15AM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్ 11.30AM
ASIAN CINE SQUARE UPPAL సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50AM
MULTIPLEX BVK L.B.NAGAR విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్బీనగర్ 5.30PM

పరమేశ్వర్ ఎ/సి - షాద్‌నగర్	నర్తకి 70 ఎ/సి - ఖమ్మం	శివశక్తి
తిరుమల ఎ/సి - నిర్మల్	కృష్ణకళ ఎ/సి - జనగాం	టాకీస్ -
వెంకటేశ్వర ఎ/సి - మంచిర్యాల	శ్రీకృష్ణ టాకీస్ - సత్తుపల్లి	తాండూర్

SRI VENKATESHWARA FILMS RELEASE



SUPER HIT... 2వ వారం

www.nshankar.com

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 6.30,9.45
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ASIAN - 4.20PM	Cine Planet - 1.30PM	ASIAN - 4.35,10.30
ASIAN - 1.30PM	Cinetown - 9.15PM	ASIAN ఎ/సి - 2.15PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15	రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00	శ్రీనివాస - ఉప్పల్ 2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00	జ్యోతి - బీడీఎల్ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00	వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00	ASIAN ENTERPRISES RELEASE

విజయవంతమైన 2వ వారం

SBK FILMS CORPORATION S.K. ABDULLA PRESENTS



S.K. BASHEED'S

S.K.KARIMUNNISA C.V.KUMAR

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45
ASIAN ATTAPUR ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.40PM
ASIAN CINE SQUARE UPPAL సినీస్క్వేర్ - ఉప్పల్ 4.50PM
PVR FORUM MALL ఫోరమ్‌మాల్ - కూకట్‌పల్లి 2.15,10.45
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 1.50PM
SSV గణేష్ 70 ఎ/సి - షాద్‌నగర్
నటరాజ్ 70 ఎంఎం ఎ/సి - సిరిసిల్లా
హరిహర 70 ఎ/సి - జమ్మికుంట
వెంకటరమణ - మహబూబాబాద్
విశ్వరూప 70 ఎ/సి - కొత్తగూడెం
వేణుగోపాల్ 70 ఎ/సి - పాల్వంచ
కేజేఆర్ 70 ఎ/సి - భువనగిరి
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - తాండూర్

SBK FILM CORPORATION
9550819036 / 9866177475

క్రికెట్‌లో సత్తా చాటాలి

» ఎమ్మెల్యే చింతాప్రభాకర్ » సంగారెడ్డిలో టీ-20 క్రికెట్ లీగ్ షురూ



క్రికెట్ ఆడి లీగ్‌మ్యాచ్‌లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతాప్రభాకర్



రాజేందర్‌రెడ్డి నుంచి పురస్కారాన్ని అందుకుంటున్న డగేర్‌పాషా (పక్కన)

సంగారెడ్డి అర్బన్, జనవరి 5: క్రికెట్‌లో క్రీడాకారులు సత్తా చాటి, జిల్లా ఖ్యాతి పెంచాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచించారు. సంగారెడ్డిలోని అంబేద్కర్ మైదానంలో శుక్ర వారం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జీ.వెంక టస్వామి మెమోరియల్ టీటీ-20లీగ్ మ్యాచ్‌లు ప్రారంభ య్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చింతా ప్రభాకర్ మాట్లాడుతూ క్రికెట్ దేశానికే ఖ్యాతి తెచ్చి పెట్టింద న్నారు. దేహ దారుఢ్యానికి క్రీడలు దోహదపడుతాన్నారు. జీ.వెంకటస్వామి మెమోరియల్ పేరిట గ్రూపు-ఏ, గ్రూపు-బ లుగా జిల్లాలను విభజించి పోటీలు నిర్వహించడం అభినందనీ యమన్నారు. యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాలక్రిష్ణ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత క్రీడా కారుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రికెట్ పోటీలు నిర్వహించడం సంతోషకరమైన విష యమన్నారు. మెదక్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. మూడు రోజుల పాటు పోటీలు కొనసాగుతా యన్నారు. మొదటి రోజు సంగారెడ్డి, మెదక్ జిల్లాలు, రెండో రోజు శనివారం మెదక్, వికా రాబాద్ జిల్లాలు, ఆదివారం సంగారెడ్డి, వికారా బాద్ జిల్లా జట్లు తలపడతాయన్నారు. పోటీల్లో గెలుపొందిన జట్టు రాష్ట్ర స్థాయి పోటీల్లో తలపడుతుందని తెలిపారు. అనం తరం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ క్రికెట్ ఆడి క్రీడలను ప్రారంభించారు. క్రికెట్ క్రీడాకారులకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు చేర్యాల ప్రభాకర్, పట్టణాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల నర్సింలు, ఎంపీటీసీ చక్రపాణి, కోచ్‌లు శ్రీనాథ్‌రెడ్డి, కలీం, తోహిద్, చంద్రమౌళి, ఎంపైర్లు ప్రసన్నరాజ్, వెంకట్‌రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు మధుమోహన్‌రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా విజయం

క్రికెట్ పోటీల్లో సంగారెడ్డి జిల్లా జట్టు విజయం సాధించినట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రాజేందర్‌రెడ్డి తెలిపారు. మొదట బ్యాటింగ్ చేసిన సంగారెడ్డి జట్టు 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. సంగారెడ్డి జట్టులో అకిల్ రాథోడ్ 33, బిలాల్ 25, గణేష్ 28, పవన్‌కుమార్ 20, డగేర్‌పాషా 25 పరుగులు చేశారు. తర్వాత బ్యాటింగ్ చేసిన మెదక్ జిల్లా జట్టు 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 118 పరుగులు మాత్రమే చేయగలి గింది. 31పరుగుల అధిక్యంతో సంగారెడ్డి జట్టు విజయం సాధించింది. శనివారం మెదక్, వికా రాబాద్ జట్లు తడపడనున్నాయి. సంగారెడ్డి జిల్లా జట్టులో డగేర్‌పాషా మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ కైవసం చేసుకుని రూ. 1,000 నగదును దక్కిం చుకున్నారని మెదక్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రాజేందర్‌రెడ్డి తెలిపారు.

సిద్దిపేటలో 18 నుంచి హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్

- » 18 నుంచి ప్రారంభం కానున్న జాతీయ స్థాయి పోటీలు
- » క్రీడల నిర్వహణపై కలెక్టర్ సమీక్ష
- » సదుపాయాల కల్పనపై అధికారులకు సూచన
- » హాజరు కానున్న 700 మంది క్రీడాకారులు


సిద్దిపేట, జనవరి 5: జాతీయ స్థాయి 40వ హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్ నకు సిద్దిపేట మినీ స్టేడియం వేదిక కానుంది. 18 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న హ్యాండ్‌బాల్ క్రీడల్లో 29 రాష్టాల నుంచి క్రీడాకారులు పాల్గొ ననున్నారు. కలెక్టర్ వెంకట్రామారెడ్డి శుక్రవారం క్యాంపు కార్యాలయంలో డీఆర్వో చంద్రశేఖర్, జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి బాలయ్య, రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులతో క్రీడల నిర్వహణ, తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్‌షిప్‌ను రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సిద్దిపేటలో నిర్వ హించేందుకు అనువైన ప్రదేశంగా గుర్తించడంపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. అయితే ఈ క్రీడలకు జాతీయ స్థాయిలోని ప్రముఖ హ్యాండ్‌బాల్ క్రీడా కారులు పాల్గొంటున్నట్లు తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి 700 మంది క్రీడా కారులు హాజరవుతారని, వారితో పాటు వారి క్రీడాధికారులతో మినీ స్టేడియం సందడిగా మారనుందని కలెక్టర్ తెలిపారు. క్రీడాకారులకు మౌలిక సదుపాయాల కల్పనపై డీఆర్వో, క్రీడా శాఖ అధికారి, హ్యాండ్‌బాల్ అసోసియే షన్ ప్రతినిధులతో చర్చించి పలు ఆదేశాలు, సూచనలు చేశారు. ఈ పోటీల నిర్వహణ బాధ్యతలను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, డీఈవో విజయ లక్ష్మి, డీఏవో వేణుమాధవ్, బీసీ కార్పొరేషన్ ఈడీ రాంరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చరణ్‌దాస్, సద్దిపేట ఎంపీడీవో సమ్మిరెడ్డి, ఏపీవో నర్సింగ్‌రావుకు అప్ప గించారు. ఇందుకోసం ఉత్తర్వులు జారీ చేయాలని డీఆర్వో చంద్రశేఖర్‌కు సూచించారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు రవాణా సౌకర్యం, వసతి, మైదానం శుభ్రత, భోజన వసతులు, తాగునీటి నిర్వహణకు కావాల్సిన వసతు లన్నీ సమకూర్చి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకునేలా పర్యవేక్షించాలని క్రీడాశాఖ అధికారి బాలయ్యను కలెక్టర్ ఆదేశించారు. సమీ క్షలో రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పవన్, జిల్లా జనరల్ సెక్రటరీ మల్లేశం, జిల్లా అడ్వైజర్ కనకయ్య, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.



అధికారులు, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రామారెడ్డి


మొదటి బహుమతికి ఎంపికైన ముగ్గు, ఇన్‌సెట్లో విజేత విజయల క్ష్మి


ద్వితీయ బహుమతికి ఎంపికైన ముగ్గు, ఇన్‌సెట్లో విజేత సంధ్యారాణి



తృతీయ బహుమతికి ఎంపికైన ముగ్గు, ఇన్‌సెట్లో విజేత రజనీ


ముగ్గు వేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ రాజమణిమురళీధర్‌యాదవ్











ముగ్గులు వేస్తున్న మహిళలు, టాటా జెమిని టీ లోగో వేస్తున్న విద్యార్థినులు, గోల్డ్ డ్రాప్ లోగో వేస్తున్న అక్షయ, డిగ్ సెల్ లోగో వేస్తున్న శివరంజని, అమృత బిందు లోగో వేస్తున్న మంజుల











విజేత విజయలక్ష్మికి బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే, జడ్పీ చైర్‌పర్సన్, స్పాన్సర్ మురళీధర్, రెండో, మూడో బహుమతులను అందుకుంటున్న సంధ్యారాణి, రజని, రాజమణికి జ్ఞాపికను ఇస్తున్న ఆంధ్రజ్యోతి విలేకరులు, ముగ్గును పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు

భువిపై హరివిల్లు

- ఉత్సాహంగా ఏబీఎన్–ఆంధ్రజ్యోతి ముత్యాల ముగ్గుల పోటీ
- భారీగా పాల్గొన్న మహిళలు, యువతులు, విద్యార్థులు
- ప్రథమ విజేతగా తూప్రాన్‌కు చెందిన విజయలక్ష్మి
- బహుమతులు అందజేసిన జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, స్పాన్సర్ మురళీధర్

నర్సాపూర్, జనవరి 5: సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని ఆంధ్రజ్యోతి–ఏబీఎన్, టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీలు, టేస్టు పార్ట్‌నర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్ట్‌నర్ డిగ్ సెల్, హెల్త్ పార్ట్‌నర్ అమృతబిందు సౌజన్యంతో స్థానిక ఐబీ అతిథిగృహం ప్రాంగణంలో నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా నలు మూలల నుంచి మహిళలు భారీగా తరలి వచ్చారు. సంక్రాంతి పండుగ పర్వదిన విశిష్టతను ప్రతిబింబించేలా వేసిన ముగ్గులను తిలకించడానికి పట్టణానికి చెందిన విద్యార్థులతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చారు. 72 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమాన్ని జడ్పీ చైర్‌పర్సన్ రాజమణిమురళీధర్‌యాదవ్, ఎమ్మెల్యే మదన్ రెడ్డి, స్థానిక స్పాన్సర్, టీఆర్‌ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మురళీధర్‌యాదవ్ అట్టహాసంగా ప్రారంభించారు. రెండు గంటల పాటు మహిళలు ముగ్గులు వేశారు. న్యాయ నిర్ణేతలుగా పద్మావతి, సుహాసినిరెడ్డి, శోభారాణి, దుర్గాదేవి వ్యవహరించారు.

విజేతగా విజయలక్ష్మి

పోటీల్లో తూప్రాన్‌కు చెందిన విజయలక్ష్మి ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాను ప్రథమ బహుమతి సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రజ్యోతి పత్రిక అంటే ఎంతో అభిమానమని తెలిపారు. సంధ్యారాణి ద్వితీయ బహుమతి, రజని తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. విజేతలకు అజయ్ చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో మొదటి బహుమతి రూ. 5,000 రెండోబహుమతి రూ. 3,000 మూడో బహుమతి రూ. 2,000 ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ రాజమణిమురళీధర్‌యాదవ్ అందజేశారు.

గొప్ప సంస్కృతి: రాజమణి

మన పూర్వీకులు భావితరాలకు గొప్ప సంస్కృతిని అందించారని రాజమణిమురళీధర్ యాదవ్ అన్నారు. ముగ్గులు వేయడం మహిళల మనోవికాసానికి ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో మహిళలను ప్రోత్సహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

పదిరోజుల ముందే సంక్రాంతి: మురళీధర్

ముగ్గుల పోటీలతో పదిరోజుల ముందే సంక్రాంతి సంబురాలు వచ్చినట్లు ఉందని పోటీల స్పాన్సర్, అజయ్ ట్రస్టు చైర్మన్ మురళీ ధర్ యాదవ్ పేర్కొన్నారు. పోటీకి ఇంత ఆధరణ లభించడం సంతోషంగా ఉందన్నారు.

ఆంధ్రజ్యోతి కృషి అభినందనీయం: ఎమ్మెల్యే

ఆంధ్రజ్యోతి–ఏబీఎన్ ఏటా మన సంస్కృతి, సంప్రదాయాలను కాపడేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. ముత్యాల ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించడంతో పాటు విజేతలకు బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ కనుమరుగవుతున్న సంప్రదాయాలను కాపాడడానికి ఆంధ్రజ్యోతి చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమన్నారు.


ముగ్గును ఫోటో తీసుకుంటున్న హత్నూర జడ్పీటీసీ

అలరించిన ముగ్గులు

ప్రాంగణంలో ముగ్గులు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. రాజమణిమురళీధర్‌యాదవ్, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఆర్డీవో వెంకటేశ్వర్లు, టీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు మురళీధర్‌యాదవ్, ఎంపీపీలు శ్రీనివాస్‌గౌడ్, హరికృష్ణ, టీఆర్‌ఎస్ రాష్ట్ర మహిళ నాయకురాలు సుహాసినిరెడ్డి, తహసీల్దార్ మనోహర్‌చక్రవర్తి ముగ్గులను ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జయశ్రీ, నర్సాపూర్ సర్పంచ్ వెంకటరమణారావు, ఏపీఎం గౌరీశంకర్, జాగృతి జిల్లా అధ్యక్షురాలు మల్లిక, నాయకులు అశోక్‌గౌడ్, శేఖర్, భిక్షపతి, నగేష్, నర్సింహారెడ్డి, సురేష్, సతీష్, దుర్గారెడ్డి, ఆంధ్రజ్యోతి జిల్లా ప్రతినిధి పరుశురాం, పీసీ ఇన్‌చార్జి శ్రీనివాస్, ఏడీవీటీ ఇన్‌చార్జి మహేశ్‌కుమార్, విలేకరులు లింగంగౌడ్, ఆనంద్‌కుమార్, నరేశ్, శ్రీకాంత్, ఆపరేటర్ మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా గుండం మోహన్ రెడ్డి వ్యవహరించారు.

‘బాల వికాస’కు అండగా నిలుస్తాం

- గ్రామాభివృద్ధి మహిళలతోనే సాధ్యం
- కలిసికట్టుగా ఉంటేనే ఏదైనా సాధ్యం
- అనాథ బాలల జన్మదిన వేడుకల్లో పాల్గొనడం సంతోషకరం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి



అనాథ పిల్లలకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి

సిద్దిపేట కల్చరల్, జనవరి 5 : బాలవికాస సంస్థకు ప్రభుత్వం నుంచి అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లా ఆదర్శంగా నిలుస్తుందన్నారు. శుక్రవారం సిద్దిపేటలోని పత్తి మార్కెట్ యార్డులో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో 12 మంది అనాథ బాలబాలికలకు నిర్వహించిన జన్మదిన వేడుకలకు ఆయన ముఖ్య అథితిగా హాజరయ్యారు. అనంతరం 12 మంది అనాథ బాలబాలికలచేత కేకును కట్ చేసి వారికి తినిపించారు. ఈ సందర్భంగా పాతూరి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ బాలవికాస సంస్థ అనాథ పిల్లలను అక్కున చేర్చుకొని వారికి మంచి చెడులను చూడటం అద్భుతమన్నారు. బాలవికాస సంస్థ స్థాపించిన సమాజశ్రేయస్సుకు పాటు పడుతున్న బాలక్కను ప్రతి ఒక్కరూ ప్రశంసించాలన్నారు. తెలంగాణ ప్రాంతంలో ప్రజలు తాగునీరు లేక అనారోగ్యానికి గురౌతున్నారని ఆలోచించి బాలవికాస సంస్థ ద్వారా గ్రామ గ్రామీణ బాలవికాస ప్లాంట్‌లు ఏర్పాటు చేసి శుభ్రమైన నీరందిస్తున్న ఘనత బాలక్కకే దక్కుతుందని తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే అది కేవలం మహిళలతోనే సాధ్యమవుతుందని సీఎం కేసీఆర్ చెప్తుంటారని ఆయన తెలిపారు. అందరం కలిసికట్టుగా ఉన్నప్పుడే ఏదైనా సాధ్యమవుతుందని తెలిపారు. సిద్దిపేటలో బాలవికాస సంస్థ నిర్మించబోయె కార్యాలయానికి తన నిధుల నుంచి రూ.5 లక్షలు ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. త్వరలోనే మరోసారి రాష్ట్రమంత్రి హరీశ్‌రావుతో కలిసి సమావేశం నిర్వహించుకుందామన్నారు. అనాథ పిల్లలకు నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందన్నారు. మునిసిపల్ చైర్మన్ రాజనర్సు మాట్లాడుతూ దేశంలోనే క్రమశిక్షణ కలిగిన సంస్థ బాలవికాస అని తెలిపారు. ప్రభుత్వాలు చేయలేని పనిని బాలవికాస సంస్థ బాలక్క చేసి చూపిస్తుందని కొనియాడారు. ప్రజలకు మరింత సేవ చేసేందుకు బాలవికాస సంస్థ ముందుడాలని కోరారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ మాట్లాడుతూ అనాథ పిల్లలను అక్కున చేర్చుకున్న బాలక్క దేవత అని కొనియాడారు. ఆనందంగా ఉండాల్సిన స్థితి ఎవరికి రావద్దన్నారు. సమాజభివృద్ధి కోసం పాటుపడుతున్న బాలక్కకు జోహారులు అంటూ నినాదించారు. బాలవికాస సంస్థకు ఐవీఎఫ్ ఎప్పటికి అండగా ఉంటూ సమాయసహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం బాలవికాస సంస్థకు ఉప్పల శ్రీనివాస్ రూ. 10 వేలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి రూ. 5 వేలు ఉప్పల విశ్వనాథం రూ.5 వేలు, ఉప్పల లచ్చన్న రూ. 3 వేలు నగదును ఆ సంస్థ ప్రతినిధి శౌరిరెడ్డికి అందించారు. అనంతరం అనాథ పిల్లలు నరేశ్, వజీద్‌లు మాట్లాడుతూ చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోయినప్పుడు అంత్యక్రియలు నిర్వహిద్దామన్న చిల్లి గవ్వ లేదని, ఎవరూ సహాయం చేయలేదన్నారు. చివరికి బిక్షం ఎత్తుకొని అంత్యక్రియలు నిర్వహించామని రోదిస్తూ తెలిపారు. వేడుకలకు వచ్చిన వారు కంటతడి పెట్టారు. జన్మదిన వేడుకలకు వచ్చిన మహిళలు ఉత్సహంగా నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీపీవో సురేశ్‌బాబు, మంత్రి ఓఎస్డీ బాలరాజు, పాలమాకుల పీఎస్ఎస్ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి ఎంపీపీ ఎర్ర యాదయ్య, బాలవికాస ప్రతినిధులు శ్రీలత, సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.





అనాథ బాలలకు అన్నం తినిపిస్తున్న మహిళలు, బతుకమ్మ ఆడుతున్న మహిళలు

మన ఇంటి పంట..!



హైదరాబాద్, జనవరి5 (ఆంధ్రజ్యోతి): కొంటున్న ఆకుకూరల నాణ్యతపై సందేహాలున్నాయా? అప్పటికప్పుడు పండిన.. తాజా కూరగాయలు, ఆకుకూరలనే వాడాలనుకుంటున్నారా? సేంద్రియ పద్ధతుల్లో పండిన కూరగాయలని కళ్ల ముందు ధ్రువీకరణ కావాలనుకుంటున్నారా? జంట నగరాల్లో నివసిస్తున్న ఇలాంటి పర్యావరణ ప్రియుల కోసమే తెలంగాణ ప్రభుత్వం మన ఇల్లు - మన కూరగాయలు పథకాన్ని తీసుకువచ్చింది. ఏటా రాష్ట్రీయ కృషి వికాస్ యోజనా(ఆర్కేవీవై) కార్యక్రమం కింద మన ఇల్లు- మన కూరగాయలు పథకంలో భాగంగా అర్బన్ ఫార్మింగ్ యూనిట్లను ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తోంది. ఈ ఏడాది 1100 యూనిట్లను ఈ పథకంలో భాగంగా లబ్ధిదారులకు సరఫరా చేయడానికి ప్రణాళిక రూపొందించుకుంది. వీరిలో ఇంతవరకు 780 మంది లబ్ధిదారులకు యూనిట్ల పంపిణీ జరిగింది. ఆర్కేవీవై కింద ప్రభుత్వం ఈ పథకాన్ని సగం సబ్సిడీపై అమలు చేస్తోంది. పట్టణంలో నివసిస్తూ 50 నుంచి వంద చదరపు అడుగుల వరకు ఇంటి పైకప్పు/పెరటి స్థలము/బాల్కనీ ఉండి.. నీటి సదుపాయం ఉన్నవారు ఈ పథకానికి అర్హులు. దరఖాస్తు దారుడు తన అడ్రస్ ప్రూఫ్‌తో పాటుగా పాస్ పోర్టు సైజు ఫొటోనూ జత చేర్చి ఉద్యానవనశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పథకం 200 చదరపు అడుగులు మించి మంజూరు చేయరు. ఈ పథకంలో భాగంగా కూరగాయలు పెంచేందుకు కావాల్సిన సిల్పాలిన్ కవర్లు, మట్టి మిశ్రమం, విత్తన సంచి, వేపపిండి, వేపనూనె, పనిముట్లను సగం సబ్సిడీపై ఉద్యానవనశాఖ ఇస్తుంది. ప్రతి ఇంటికీ 2 యూనిట్లను ఇవ్వడంతో పాటుగా సాగుపై ఉచిత శిక్షణా ఇస్తుంది. కిట్- ఏ యూనిట్ ధర రూ. 6 వేలు కాగా.. సబ్సిడీ పోను రూ. 3 వేలకు అందించనుంది. మట్టి మిశ్రమం లేకుండా అయితే సబ్సిడీ పోను రూ. 2 వేలకు కిట్‌ను అందిస్తుంది. కిట్ - బిని మట్టి మిశ్రమంతో అయితే రూ. 1900, మట్టి మిశ్రమం లేకుండా అయితే రూ. 1400కు పంపిణీ చేయనుంది.

ఈ పథకంలో భాగంగా కూరగాయలను గచ్చు/బాల్కనీ/పైకప్పులపై పెంచుకోవచ్చు. 3నుంచి4 అడుగుల వెడల్పు, 9-20 అంచుల లోతు ఉండే బెడ్లను తయారు చేసి పెంచొచ్చును. సూర్యరశ్మి, సాగునీటి లభ్యత చూసుకోవాలి. కాగా.. ఎర్రమట్టి, సేంద్రియ ఎరువులను 2:1 నిష్పత్తిలో ఉపయోగించాలి. సేంద్రియ ఎరువులుగా పూర్తిగా చివికిన పశువుల ఎరువు/వర్మీ కంపోస్టు/కోకాపీట్‌లను లేదా వీటి మిశ్రమాన్ని ఉపయోగించాలి. మన ఇల్లు మన కూరగాయలు కార్యక్రమంలో ఆకు కూరలు(పాలకూర, మెంతికూర, కొత్తిమీర, చుక్కకూర, గోంగూర, బచ్చలి, తోట కూర, పుదీన తదితరాలు), దుంప కూరలు(ముల్లంగి, క్యారట్, ఆలుగడ్డ, ఉల్లి పరక, బీట్ రూట్), పూల కూరలు(కాలి ఫ్లవర్, అరటి, క్యాబేజీ), గింజ కూరలు(బీన్స్, బఠానీలు, తీయని మొక్కజొన్న), కూరగాయలు(బెండ, వంకాయ, టమాటా, గోరుచిక్కుడు, తీగజాతి పందిరి రకాలైన సొరకాయ, కాకర, బీర, పొట్లకాయ), పండ్లు(ఆపిల్ రేగు, సీతాఫలం, బొప్పాయి)... పండడానికి అనువైన కూరగాయలు, పండ్ల రకాలు. పెరుగుతున్న జనాభా, కూరగాయల ఖర్చు, పోషకాహార లోపం, పట్టణాల్లో స్థలాభావంలను దృష్టిలో పెట్టుకుని ఉద్యానవనశాఖ జంట నగరాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

పథకం అమలు తీరు ఇదీ

సంవత్సరం	సబ్సిడీ	యూ.పం.లక్ష్యం	సాధించింది	అయిన వ్యయం (రూ. లక్షల్లో)
2014-15	50శాతం	600	600	64
2015-16	50 శాతం	700	700	46
2016-17	25 శాతం	600	200	6.4
2017-18	50 శాతం	1100	780	7.17
మొత్తం		3000	1896	123.57

● యూ.పం.: యూనిట్ల పంపిణీ



మన ఇల్లు.. మన కూరగాయలు ● జీహెచ్‌ఎంసీ పరిధిలో అమలు చేస్తున్న ఉద్యానవన శాఖ ● ఈ ఏడాది 1100 యూనిట్లు మంజూరు

కిట్ - ఏ

వస్తువులు	పరిమాణం(సంఖ్య)
సిల్పాలిన్ కవర్స్	నాలుగు కవర్లు(40 ఇంచుల డయా, 12 ఇంచుల లోతు, 250జీఎస్‌ఎం)
మట్టి మిశ్రమం	52 ఘనపు అడుగుల ఎర్రమట్టి, పశువుల ఎరువు, 2:1 నిష్పత్తిలో 20 పాలీ బ్యాగులు)
విత్తనాలు	12 రకాల కూరగాయల విత్తనాలు
వేపపిండి	25 కిలోలు
వేపనూనె	500 మిల్లీ లీటర్లు
పనిముట్లు	ఒక యూనిట్

(కుర్పీ, సికేచర్, చిన్న స్ప్రేయర్, షవర్, చేతి సంచి)

కిట్ - బి

వస్తువులు	పరిమాణం(సంఖ్య)
గ్రో బ్యాగ్స్	(1X1X1) 12 ఇంచుల డయా, 12 ఇంచుల లోతు, 90 జీఎస్‌ఎం 22 బ్యాగులు
మట్టి మిశ్రమం	26 ఘనపుటడుగుల మట్టి, పశువుల ఎరువు, 2:1 నిష్పత్తిలో పాలీ బ్యాగులు
వేపపిండి	25 కిలోలు
వేపనూనె	500 మిల్లీ లీటర్లు
పనిముట్లు	ఒక యూనిట్

(కుర్పీ, సికేచర్, చిన్న స్ప్రేయర్, షవర్, చేతి సంచి)

రాష్ట్రం ఏర్పడ్డాక.. 1886 యూనిట్ల పంపిణీ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పథకం కింద ఉద్యానవన శాఖ ఇప్పటివరకు 1886 యూనిట్లను సంబంధిత లబ్ధిదారులకు అందజేసింది. ఇందుకుగాను రూ. 1.23 కోట్ల మేరకు ఖర్చు చేసింది.

వాకింగ్.. 2018

కొత్త సంవత్సరాన్ని సరికొత్త నిర్ణయాలతో ఆరంభిస్తున్నారు నగరవాసులు.. అనుకున్నదాన్ని ఆచరణలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్స్‌లో వాకింగ్ చేసేవారు పెరగడం గమనార్హం. వారిలో కొత్తగా వాకింగ్ మొదలుపెట్టిన వారే కాదు.. గతేడాది మధ్యలో ఆపేసి మళ్లీ ప్రారంభించిన వారూ ఉన్నారు.

- నూతన సంవత్సరంలో పెరిగిన వాకర్లు
- నిర్ణయాల్లో భాగంగా నడక ప్రారంభించిన నగరవాసులు
- కంటిన్యూ చేసే వారెందరు..?



సికింద్రాబాద్, జనవరి5 (ఆంధ్రజ్యోతి): వాకింగ్.. కుల, మత, వర్గ, భాష, వయో భేదం లేకుండా ప్రతి ఒక్కరిలోనూ ఉత్సాహాన్ని పెంపొందించే టానిక్. అందరినీ శారీరకంగా, మానసికంగా పటుత్వంతో ఉంచే క్రియ. దైనందిన జీవితంలో క్రమశిక్షణను నేర్పించే సాధనం. అటు వ్యక్తిగత సమస్యలు, ఇటు సామాజిక సమస్యలతో సతమతమవుతున్న ప్రజానీకానికి మానసిక స్వాంతన చేకూర్చే ఉత్తమ ఆయుధం. ఇంటా, బయటా ఎదురయ్యే ఒత్తిళ్లను దీటుగా ఎదుర్కొంటూ, వాటిని సమర్థవంతంగా అధిగమించే శక్తియుక్తులను వాకింగ్ ప్రసాదిస్తుంది. ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ఇస్తుందన్న వాస్తవాన్ని గుర్తించడంతో గడిచిన కొద్ది సంవత్సరాలుగా వాకింగ్‌కు ఎనలేని ప్రాధాన్యత ఏర్పడింది. ఒకప్పుడు భారీ కాయులు మాత్రమే చేసే వాకింగ్...నేటి కాలంలో ప్రతి ఒక్కరూ అనుసరించడం విశేషం. శరీర బరువును బట్టి కాకుండా..... ప్రతి ఒక్కరూ వాకింగ్‌కు అధిక ప్రాధాన్యమిస్తున్నారు.



ఏటా పెరుగుతున్న వాకర్లు

వాకింగ్ ప్రాముఖ్యం నానాటికీ పెరుగుతోంది. నగరం, శివార్లలోని పార్కులు, మైదానాలు, కాలనీలు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో వాకర్లతో కళకళలాడుతున్నాయి. ఎన్నో దశాబ్దాలుగా వాకింగ్‌కు కేరాఫ్‌గా ఉన్న సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో ఏటా వాకర్ల సంఖ్య పెరుగుతుండడం గమనార్హం. జనరల్ బజార్, ఆవులమంద, సోమ సుందరం వీధి, కళాసిగూడ, కుమ్మరిగూడ, రాణిగంజ్, రాంగోపాల్‌పేట్, టకారబస్తీ, ఆదయ్యనగర్, రెజిమెంటల్‌బజార్, మారేడుపల్లి, పికెట్, కార్ఖాన, మడ్‌ఫోర్టు, సిక్‌విలేజీ, అన్నానగర్, రసూల్‌పురా, బాలంరాయి తదితర ప్రాంతాలకు చెందిన వాకర్లతో నిత్యం పరేడ్‌గ్రౌండ్ కళకళలాడుతూ ఉంటుంది. రోజూ తెల్లవారుజాము 5 గంటల నుంచి 7.30 గంటల వరకు.... రెండు వేల మందికిపైగా ఇక్కడ వాకింగ్ చేస్తుంటారు. విద్యార్థులు, ఉద్యోగులు అందరి కంటే ముందుగా వాకింగ్ చేసి వెళ్లిపోతుంటారు. వ్యాపారులు, వయో వృద్ధులు కాస్త ఆలస్యంగా వస్తుంటారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలికే క్రమంలో కొందరు తమ దైనందిన కార్యకలాపాల్లో వాకింగ్‌ను కొత్తగా చేర్చారు. నూతన సంవత్సరంలో పరేడ్ గ్రౌండ్‌కు వచ్చిన వారిలో సుమారు 110 మందికి పైగా కొత్త వాకర్లు ఉండడం గమనార్హం.

రోజూ వాకింగ్ చేస్తే..

- శారీరక దృఢత్వం, మానసిక వికాసం సాధ్యమవుతుంది.
- ఒంటి నొప్పులు దూరమవుతాయి.
- మానసిక ప్రశాంతత చేకూరుతుంది.
- రోజంతా, విధి నిర్వహణలో చురుగ్గా ఉండొచ్చు.
- బద్ధకం దూరమవుతుంది.
- తెల్లవారుజామునే నిద్ర లేచి, వాకింగ్‌కు వెళ్లడం ద్వారా క్రమశిక్షణ అలవడుతుంది.

ఫిట్ గురు..



మూడు రోజులుగా...



కొత్త సంవత్సరంలో వాకింగ్ ప్రారంభించాను. నాతో పాటు మిత్రుడు రాజా కూడా వస్తున్నాడు. గతేడాది కూడా వాకింగ్ చేసి కొన్ని కారణాల వల్ల ఆపేశాను. ఈ ఏడాది నుంచి అలా కాకుండా కంటిన్యూ చెయ్యమన్న లక్ష్యంతో ఉన్నా. నాతో పాటు ఒకొకరు తోడు ఉన్నారు కాబట్టి రోజూ వాకింగ్‌కు వస్తాను.

- పడాల మధు

వాకింగ్ చేయకుంటే ఏదో వెలితి



నేను జనరల్ బజార్‌లో నివసిస్తున్నాను. 15 ఏళ్లుగా వాకింగ్ చేస్తున్నాను. రోజూ పరేడ్ గ్రౌండ్‌కు వచ్చి వాకింగ్ చేస్తాను. ఓపెన్ మైదానం కావడం, చెట్లు ఉండడంతో స్వచ్ఛమైన గాలి పీలుస్తున్న అనుభూతి కలుగుతుంది. ఒక్కోసారి నీటి సరఫరాలో జాప్యం పుణ్యాన వాకింగ్ మిస్సవుతుంటాను.

- నిర్మల (జనరల్ బజార్, సికింద్రాబాద్)

ఇరవై ఏళ్లుగా...



ఇరవై ఏళ్లుగా వాకింగ్ చేస్తున్నాను. అందుకే ఆరోగ్యంగా ఉంటున్నాను. ఇప్పటి వరకూ దీర్ఘకాలిక వ్యాధులు దరి చేరలేదు. అప్పుడప్పుడు జలుబు, దగ్గు లాంటివి తప్ప. అందుకే ప్రతి రోజూ తప్పకుండా వాకింగ్ చేయడానికి ఇష్ట పడతాను. కుండపోత వర్షం పడితే మాత్రం డుమ్మా కొడతాను.

- లీల (ఆవులమంద, సికింద్రాబాద్)



గేమింగ్ అనగానే అది చిన్నపిల్లలకు సంబంధించిన విషయమనో... లేక కాలక్షేపానికి ఆడుకునే ఆటనో అనుకుంటాం. వాస్తవానికి గేమింగ్ ఒక మల్టీ మిలియన్ డాలర్ల విపణి. ఇప్పటికే అమెరికా తదితర పాశ్చాత్య దేశాల్లో ప్రజల నిత్య జీవితంలో భాగమైన గేమింగ్ ఇప్పుడిప్పుడే దేశంలోనూ విస్తరిస్తోంది. నగరంలోనూ ఖ్యాతి పొందుతోంది.

గేమింగ్

ఉద్యోగ, పారిశ్రామిక అవకాశాలకు దారి

ఇటీవల నగరంలో నేషనల్ గేమ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్‌ను నాస్కాం ఆధ్వర్యంలో నిర్వహించగా దేశవిదేశాలకు చెందిన గేమింగ్ డెవలప్‌మెంట్ కంపెనీలు, గేమింగ్ పరిశ్రమకు చెందిన ఇతర సంస్థలు అందులో పాల్గొన్నాయి. ఈ గేమింగ్‌కు సంబంధించిన విశేషాలను, ఆ మాయా ప్రపంచంలోని సంక్లిష్టతలను కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వ్యక్తుల ద్వారా తెలిపే ప్రయత్నమే ఈ కథనం..

అల్లాపూర్, జనవరి 5, (ఆంధ్రజ్యోతి)

సిమ్యులేటర్ ఆధారిత ట్రైనింగ్

సిమ్యులేటర్ అనేది కూడా గేమింగ్‌లోని అంశమే. ఒక ఫ్లైట్ సిమ్యులేటర్‌లో అచ్చంగా విమానంలో ఉండే కంట్రోల్స్‌ని అనుసంధానించి పైలట్ తను ప్రాక్టీస్ చేయవచ్చు. గత కొంత కాలంగా మోటార్ డ్రైవింగ్ స్కూళ్ళవారు కూడా ఈ సిమ్యులేటర్లు ఉపయోగించి కొత్తగా డ్రైవింగ్ నేర్చుకోవాలనుకునేవారికి వాటి మీద తర్ఫీదిస్తున్నారు. ఇలా చేయటం వలన రెండు ఉపయోగాలు. సిమ్యులేటరే కాబట్టి రోడ్డు ప్రమాదావకాశం లేదు. రెండవది ఇది పూర్తిగా రియాలిటీకి దగ్గరగా ఉంటుంది కాబట్టి సిమ్యులేటర్ మీద సాధన చేసినా వాస్తవంలో ప్రాక్టీసు చేసినట్టు పరిగణించొచ్చు.

ఉపయోగాలు అపారం

వర్చువల్ రియాలిటీ ఒక అద్భుత ప్రపంచం

మీరు కూర్చున్న కుర్చీలోనుంచి దిగకుండా, మీ గదిలోనుంచి బయటికి రాకుండానే సముద్రతీరాలు దాటేయొచ్చు. హిమాలయాలు అధిరోహించొచ్చు. అచ్చం అలాంటి అనుభూతినే వీఆర్ (వర్చువల్ రియాలిటీ)తో పొందొచ్చు. నిజానికి వీఆర్ చాలా సరళమైన, సామాన్యమైన ప్రక్రియ. కళ్లకు అద్దాలు, చెవులలో ఇయర్‌ఫోన్లు పెట్టుకుంటే సరి. ఇక మీరు మయ సభలోకి ప్రవేశించినట్టే. వీఆర్ కిట్‌లో మీరు ఏ సాఫ్ట్‌వేర్ లోడ్ చేస్తే దానికి అనుగుణంగా వాతావరణం సృష్టింపబడుతుంది. మీరు కిట్ ధరించినంత సేపు కృత్రిమ ప్రపంచంలో విహరించొచ్చు.

ఐటీ కంపెనీలకు తెలంగాణ ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలనందిస్తోందని, వాటిల్లో భాగంగా ఇప్పుడు కాన్ఫరెన్స్‌లలో పాల్గొన్న కంపెనీలకు 50 శాతం రాయితీ ఇస్తుందని అధికారి ఒకరు తెలిపారు.

కొలాబరేటివ్ గేమ్, దీనిని ఇద్దరు ఆడతారు, అయితే గెలిస్తే ఇద్దరూ గెలుస్తారు లేదా ఇద్దరూ ఓడిపోతారు. ఘటంలా కనిపించే ఒక చాంబర్‌లో తల దూర్చి నిలబడతారొకరు, తమ పార్టనర్ ఇచ్చే ఆదేశాలు విని వారు లక్ష్యం చేరుకోవాలి. లోపలున్నవారికి తమ సహచరుల ఆదేశాలు తప్ప మరేం వినిపించదు. జైరోస్కోప్ ఆధారంగా సాగే ఈ గేమ్ అంత ఈజీ కాదంటున్నారు యూనివర్సిటీ ఆఫ్ జనీవాలో గేమింగ్‌లో ఒక విభాగానికి చెందిన హెడ్ మార్గాక్స్ చార్వోలిన్.



యూకేలో 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసువారు గేమింగ్ చేస్తారు. గేమింగ్‌ను వివిధ రంగాలలో విస్తృతంగా ఉపయోగిస్తారు. భారత్‌లో గేమింగ్ నైపుణ్యం కలవారు ఎక్కువ ఉన్నారు, వారికి సరైన ప్రోత్సాహక వాతావరణం కల్పిస్తే గేమింగ్ రంగంలో బాగా రాణించగలరు. నాకు 30 ఏళ్లుగా గేమ్‌లపై అవగాహన ఉంది. దాదాపు అన్ని రకాల గేమ్‌ల విశిష్ఠతలు, వాటిల్లోని లోటుపాట్లు తెలుసు. అమెరికన్ గేమ్ విట్నెస్ అత్యంత సంక్లిష్టమైంది, దానికి ఎంతో ఐక్యూ అవసరం.

- షాన్ క్లీవర్, గేమర్, టెక్నికల్ రైటర్, యునైటేడ్ కింగ్‌డం

చూసేందుకు హెడ్‌గేర్‌లా కనిపించే ఈ పరికరం లోపలి భాగంలో కొన్ని సెన్సార్లుంటాయి, వాటి ఆధారంగా దాదాపుగా అది మన మెదడు లోపలి ఆలోచనలను పసికట్టకలదు. ఇది మిగతా గేమింగ్ పరికరాలకు భిన్నం. దీన్ని నిర్మించింది చెన్నైకు చెందిన సంస్థ క్యూన్యూరో ఇండియా. డా. ధీరజ్, న్యూరో సర్జన్ ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న టీం మాటలలో.. ఈ ఆవిష్కరణకు కేవలం సాంకేతిక పరిజ్ఞానమే కాకుండా వైద్యరంగ పరిజ్ఞానం కూడా సమ్మిళితమైంది. మిగతా వీఆర్, ఏఆర్ పరికరాల్లా చేతులు లేదా కాళ్లను ఉపయోగించకుండా కేవలం మెదడులోని సంకేతాలతో కమాండ్స్‌ని గ్రహించ గలిగే విశిష్ఠత దీని సొంతం.

- భార్గవ, స్పెషలిస్ట్, క్యూన్యూరో ఇండియా, చెన్నై





ఆగ్మెంటెడ్ రియాలిటీలో రాణిస్తున్న హైదరాబాద్‌కు చెందిన కంపెనీ బిగ్‌కోడ్ టీం

కంటికి కనిపించే దానిని కెమెరాలో చిత్రించి దానిని ఆప్‌లో వాడుకుని కార్టూన్ లేదా ఇతరత్రా వీడియోలు తయారుచేయటానికి ఆగ్మెంటెడ్ రియాలిటీ ఉపయోగపడుతుంది. ఏఆర్ టెక్నాలజీ వాడి హైదరాబాద్‌కే చెందిన కంపెనీ బిగ్ కోడ్ నిర్మించిన ఆప్ ఆపిల్ షూటర్ విద్ ఆన్‌లైన్ ఫ్రెండ్స్ బాగా పాపులర్ అయ్యింది. గూగుల్‌ప్లేలో ఇప్పటికే 50 లక్షల మంది దీనిని డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఇంత విలక్షణత ఉన్న ఈ సాఫ్ట్‌వేర్ మొబైల్‌లో కూడా పనిచేస్తుందని కంపెనీ ప్రతినిధి రాజశేఖర్ తెలిపారు.

ప్రపంచ గేమింగ్ విపణిలో భారత్‌కు మెండుగా అవకాశాలున్నాయి. నగరంలో జరిగిన కాన్ఫరెన్స్ ద్వారా స్టార్టప్‌లు, చిన్న కంపెనీలకు మేము ప్లాట్‌ఫాం అందించదలిచాం. గేమ్ డెవలప్‌మెంట్ సహజ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కన్నా క్లిష్టమైనది, అయినా, భారత్‌లో గేమ్ డెవలపర్లకు ఆ క్లిష్టతకు తగ్గ నైపుణ్యం ఉన్నందునే పాశ్చాత్య దేశాలు గేమ్ డెవలపర్స్ కోసం భారత్ వైపు చూస్తున్నాయి.

- డారిల్ జూజార్టె, లీడ్, ఎన్‌జీఎఫ్, నాస్కాం

